## అజారుద్దీన్, కోదండరాంలకు లైన్ క్లియర్

హైదరాబాద్,ఏప్రిల్ 26:కాంగ్రెస్ నాయకులు అజారుద్దీన్, ప్రొఫెసర్ కోదండరామ్‌కు ఊరట లభించింది. ఇద్దరు ఎమ్మెల్సీల అభ్యర్థిత్వాలకు ఆమోద ముద్ర పడింది. గవర్నర్ సంతకంతో ఇద్దరు ఎమ్మెల్సీల నియామకానికి లైన్ క్లియర్ అయ్యింది. కాగా, ఎమ్మెల్సీల విషయమై ఆగస్టు 30న ప్రభుత్వం తీర్మానం చేసి గవర్నర్‌కు పంపించింది. దీంతో, తాజాగా ఫైల్‌పై గవర్నర్ సంతకం చేశారు. నిన్నటి వరకు ఎలా ఉన్నానో ఎమ్మెల్సీగా కూడా అలాగే ఉంటానని తెలంగాణ జనసమితి (టీజేఎస్) నాయకుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తన ఎమ్మెల్సీ అభ్యర్థిత్వానికి గవర్నర్ ఆమోదముద్ర వేసిన నేపథ్యంలో సాక్షి న్యూస్‌తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.


# ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం

ఆదివారం,ఏప్రిల్,26,2026

పేజీలు : 8


# అన్ని రంగాల్లో మహిళలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

### 64 కోట్ల 77 లక్షల రూపాయల వ్యయంతో 597కళ్యాణ లక్ష్మి, 50 షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి





నర్సాపూర్ ఏప్రిల్ 25 ( ప్రజా దర్బార్): మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాస్త్ర మంత్రిత్వ శాఖల మంత్రివర్యులు, మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం నర్సాపూర్ వెల్దుర్తి రోడ్ లో ఉన్న సాయి కృష్ణ కళ్యాణ మండపంలో కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబా రక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డిల తో కలిసి కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడపిల్లల పాలిట వరం అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించి వారికి మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జిల్లాలో పటిష్టంగా నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న వారికి బిల్లుల సమస్యలపై తొందరలో ప్రత్యేక సమావేశం ద్వారా చర్యలు చేపడతామన్నారు. ప్రజలందరూ సన్న బియ్యంతో భోజనం చేయాలనే ఉద్దేశంతో 9,000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఈ పథకాన్ని రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. రైతులకు సన్న వడ్ల పండించిన వారికి 500 రూపాయల బోనస్ మంజూరు చేయడంతో పాటు రైతు రుణమాఫీ పథకం ద్వారా వారికి ఆర్థిక చేయూత అందిస్తున్నామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం కోసం 9 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో వారి డిమాండ్లకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆర్థిక చేయూత కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం అని అన్నారు. ప్రస్తుత రోజుల్లో అమ్మాయిలు బాగా చదువుకొని అన్ని రంగాలు రాణిస్తున్నారని తెలిపారు. ఈ పథకాన్ని నర్సాపూర్ నియోజకవర్గంలో పటిష్టంగా అమలు పరచాలన్నారు. మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక లో భాగంగా అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రజలకు చేరువ చేయడానికి జిల్లాలో సమర్థవంతంగా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులతో పాటు, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడం, పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టడం, ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు, బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో పాలనాపరంగా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ రాజ యాదవ్ , గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసినిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ నూతన డీజీపీగా సీవీ ఆనంద్?



హైదరాబాద్,ఏప్రిల్ 25: తెలంగాణ నూతన డీజీపీ ఎవరన్న ఉత్కంఠకు దాదాపు తెరపడింది. నూతన డీజీపీగా 1991 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ నియమితులు కానున్నట్టు సమాచారం. ప్రస్తుతం హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న సీవీ ఆనంద్ స్థానంలో 1994 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి శిఖాగోయల్‌ను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సీవీ ఆనంద్ డీజీపీగా నియమితులవడంపై స్పష్టత వచ్చినట్లయింది అంటున్నారు.

ప్రస్తుతం ఇన్‌చార్జి డీజీపీగా కొనసాగుతున్న బి.శివధర్‌రెడ్డి ఈనెల 30న పదవీ విరమణ పొందనున్నారు. ఈ నేపథ్యంలో తదుపరి డీజీపీ నియామకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పంపిన ఆరుగురు సీనియర్ ఐపీఎస్‌ల జాబితా నుంచి ముగ్గురిని ఎంపిక చేసి కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ఆ జాబితాను పంపింది. అందులో సీవీ ఆనంద్‌తోపాటు 1994 బ్యాచ్‌కు చెందిన కేంద్ర సర్వీస్‌లో ఇంటెలిజెన్స్ బ్యూరో స్పెషల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న వినాయక్ ప్రభాకర్ ఆప్టే, జైళ్లశాఖ డీజీగా పనిచేస్తున్న సౌమ్యామిశ్రా పేర్లు ఉన్నాయి. అయితే ఈ ముగ్గురి నుంచి రాష్ట్ర కేడర్‌లో అత్యంత సీనియర్ అయిన సీవీ ఆనంద్‌ను డీజీపీగా నియమించనున్నట్టు తెలుస్తోంది.

# షాద్‌నగర్ వాలీబాల్ జట్టుకు గవర్నర్ చేతుల మీదుగా బహుమతులు
## ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవంలో షాద్‌నగర్ జట్టుకు ద్వితీయ బహుమతి

రంగారెడ్డి 25 ఏప్రిల్ (ప్రజాదర్బార్):– ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం సందర్భంగా పార్లమెంట్ స్థాయిలో గత నెల రోజులుగా నిర్వహించిన క్రీడా పోటీలలో షాద్‌నగర్ వాలీబాల్ జట్టు ప్రతిభ చాటుకుంది. ఈ పోటీలలో షాద్‌నగర్ జట్టు ద్వితీయ స్థానాన్ని సాధించి, గవర్నర్ చేతుల మీదుగా ట్రోఫీతో పాటు రూ. 25,000 నగదు బహుమతిని అందుకుంది. ఈ సందర్భంగా గవర్నర్ మరియు ఎంపీ డీకే అరుణ జట్టును అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ వంశీకృష్ణ, లక్ష్మీకాంత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో క్రీడాకారులు మరియు అభిమానులు హాజరయ్యారు.




# ఉపాధి హామీ కూలీలకు పనులపై దిశా నిర్దేశం

వట్పల్లి, ఏప్రిల్ 25 (ప్రజా దర్బార్): వట్పల్లి మండల పరిధిలోని మరువెల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులపై కూలీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ కూలీలకు పనుల నిర్వహణ విధానం, కొలతలు, హాజరు నిబంధనలు తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. గ్రామంలోని వాగులను శుభ్రపరచడం, పంటచేనులకు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉన్న ప్రాంతాల్లో కాల్వలు తవ్వడం, రహదారుల పనులు చేపట్టడం వంటి పనులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కూలీలు ఉదయం తొందరగా పనులకు హాజరై మొదటి ఫోటో నమోదు చేయాలని, మధ్యాహ్నానికి రెండో ఫోటో తీసుకున్న అనంతరం ఇంటికి వెళ్లవచ్చని తెలిపారు. అలాగే పనికి వచ్చిన వారికి మాత్రమే హాజరు నమోదు




చేస్తామని, కేవలం ఫోటో కోసం వచ్చేవారికి హాజరు వేయబడదని స్పష్టం చేశారు. ప్రతి గ్రూపులో ఎంతమంది నిజంగా పనికి హాజరవుతున్నారో పరిశీలించి మాత్రమే హాజరు నమోదు చేయబడుతుందని ఫీల్డ్ అసిస్టెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయాలి

## పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

అశ్వాపురం, ప్రజాదర్బార్, ఏప్రిల్ 25. అశ్వాపురం మండలం, సీతారామ ప్రాజెక్టు కెనాల్ కు అనుబంధంగా నిర్మిస్తున్న అశ్వాపురం మండలానికి జీవనాడి అయిన మారేళ్ళపాడు ఎత్తిపోతల పథకం పనులు ఖరీఫ్ సీజన్ నాటికి పూర్తి చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. బీజీ కొత్తూరులో సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్ సమీపంలో నిర్మిస్తున్న మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను శనివారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. అధికారులతో మాట్లాడి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఎండాకాలం అనువైన సమయం కావడంతో పగలు రాత్రి పనులు వేగవంతం చేసి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మే మొదటి తారీఖు నుంచి ప్రతిరోజు జరిగిన పనులకు సంబంధించి వివరాలు తనకు నివేదిక ఇవ్వాలని పనుల్లో నిర్లక్ష్యం అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. చరవాణి లో సీఈ తో ఎమ్మెల్యే మాట్లాడిన సీతారామ ప్రాజెక్ట్ లో ఎంతో కీలకమైన మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను ప్రత్యేక దృష్టితో పనులు వేగవంతం చేసి ఈ సీజన్ లో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి భిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, ఊసా అనిల్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి,తుక్కాని మధుసూదన్ రెడ్డి, సర్పంచులు సబ్కా పిచ్చయ్య, ఎనిక ఉషారాణి, మచ్చ నరసింహారావు, కోర్సా కృష్ణ , తేల్లం నాగమణి, యూత్ కమిటీ నాయకులు గొల్లపల్లి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# నల్లబెల్లి గ్రామంలో గ్రామ సభలో కీలక నిర్ణయాలు



సంగెం ప్రజాదర్బార్ ఏప్రిల్ 25:గ్రామంలో అభివృద్ధి పనులు కోసం గ్రామ పంచాయతీ దగ్గర గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి సర్పంచి మెరుగు హేమలత వీరేశం మాట్లాడుతూ గ్రామంలో ముఖ్యంగా కరెంటు సమస్య ఉందని తెలిపారు. అలాగే గ్రామానికి విద్యుత్ అధికారులు వంద విద్యుత్ స్తంభాలు మంజూరు చేశారు కావున వీధులలో ఉన్న పాత విద్యుత్ స్తంభాలు తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తామని కరెంటు వైర్లు కిందికి ఉన్నాయి కాబట్టి వాటిని పైకి లేపి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని గ్రామంలో కొత్త లైన్స్ వేస్తామని విద్యుత్ అధికారులు తెలిపారు. గ్రామంలో పారిశుధ్యం పనులు మంచినీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు పనులు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మేరుగు హేమలత–విరేశం , ఉపసర్పంచి బిక్షపతి, గ్రామ కార్యదర్శి మౌనిక, విద్యుత్ అధికారులు ఎడి బానోతు రవి,ఏఈ నమ్రత, వార్డు నంబర్స్ ,గ్రామ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పై ఫిర్యాదు

అశ్వాపురం, ప్రజాదర్బార్, ఏప్రిల్ 25: సోషల్ మీడియాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేశారని పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పై అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య అశ్వాపురం పోలీసులకు ఫిర్యాదుచేశారు. సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రిపై అసభ్య పదజాలంతో ఇష్టం వచ్చినట్టు పోస్ట్ లు చేసిన రేగా కాంతారావు పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అశ్వాపురం పోలీసులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి రమేష్ బాబు, ఊసా అనిల్,తూము రాఘవులు, కొండల రావు, రాంబాబు, ఏనిక రవి,బచ్చు వెంకటరమణ, యూత్ కమిటీ గొల్లపల్లి నరేష్, సర్పంచ్ లు మచ్చా నరసింహారావు, ఏనిక ఉషారాణి కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనుల్లో నాణ్యతే లక్ష్యం -- కూలీలకు ఫీల్డ్ అసిస్టెంట్ దిశానిర్దేశం
## పనికి వచ్చిన వారికే హాజరు -- నిబంధనలు పాటిస్తేనే పూర్తి ప్రయోజనం'



వట్పల్లి, ఏప్రిల్ 25 (ప్రజాదర్బార్): వట్పల్లి మండల పరిధిలోని మరవెల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్వహిస్తున్న పనులపై కూలీలకు ఫీల్డ్ అసిస్టెంట్ అవగాహన కల్పించారు. పనులను ఎలా నిర్వహించాలి, కొలతలు ఎలా ఉండాలి, పనుల నాణ్యత ఎలా పాటించాలనే విషయాలపై కూలీలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ మాట్లాడుతూ వాగుల శుభ్రపరిచే పనులు, పంటచేనులకు వెళ్లేందుకు ఇబ్బందికరంగా ఉన్న ప్రాంతాల్లో కాల్వలు ఏర్పాటు చేయడం, రహదారుల మరమ్మతులు వంటి పనులను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. వేసవి ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో కూలీలు ఉదయం తొందరగా పనులకు హాజరై మొదటి ఫోటో తీసుకోవాలని, మధ్యాహ్నానికి రెండో ఫోటో పూర్తి చేసి ఇంటికి వెళ్లవచ్చని తెలిపారు. అలాగే పనికి వచ్చిన వారికే హాజరు నమోదు చేయబడుతుందని, కేవలం ఫోటోల కోసం వచ్చేవారికి హాజరు వేయబడదని స్పష్టం చేశారు. ప్రతి గ్రూపులో ఎంతమంది నిజంగా పనికి హాజరవుతున్నారో పరిశీలించి మాత్రమే హాజరు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ చెక్కును అందజేసిన భాస్కర్



మాడ్గుల ఏప్రిల్ 25(ప్రజాదర్బార్ )మాడ్గుల గ్రామానికి చెందిన జింకల అలివేలు అనారోగ్యం తో హైదరాబాద్ లోని ప్రవేట్ హాస్పిటల్లో చికిత్స పొందగ తెలంగాణ కాంగ్రేస్ ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి నిధులకు దరఖాస్తునకు.సూదిని పద్మారెడ్డి,. సూదిని రాంరెడ్డి టీపీసీసీ కార్యదర్శి గార్లను సంప్రదించగా మన కల్వకుర్తి శాసనసభ్యులు.కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారం తో రూ.58000/ మంజూరు అయ్యాయి. అట్టి చెక్కును మాడ్గుల గ్రామం లో వారికుటుంబ సభ్యులకు రేవంత్ మిత్ర మండలి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు.జింకల భాస్కర్ అందజేశారు.

## వైభవంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నగరేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాలు





అల్వాల్, ఏప్రిల్ 25 (ప్రజాదర్బార్) : అల్వాల్ పట్టణంలోని సాయిసూర్య ఎంక్లేవ్ ఫేస్ 2 లో (వాసవి మాత రోడ్) లో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నగరేశ్వర స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శనివారం గణపతి పూజ స్వస్తిశ్రీ పుణ్యాహవచనం, దీక్ష ధారణ, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, యాగశాల ప్రవేశం, కలశ ప్రతిష్ట, అగ్ని స్థాపన, గణపతి హోమం రుద్ర హోమంలను రుత్వికుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ అన్నప్రసాదాన్ని గావించారు. వార్షికోత్సవ వేడుకలు మూడు రోజుల పాటు కొనసాగుతాయని భక్తులు దర్శించుకుని అమ్మవారి స్వామివారి, కృపా కటాక్షాలు పొందగలరని కోరారు. దాతల సహకారంతో ఆలయాన్ని దిన దిన అభివృద్ధి చేస్తున్నామని, ఆలయ అభివృద్ధికి దాతల సహకారం అవసరం ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ధర్మకర్తలు, జీవితకాల సభ్యులు, దాతలు, ఆర్య వైశ్య సంఘం అల్వాల్ సభ్యులు, స్థానిక భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ చేసిన లయన్స్ సభ్యులు

వైరా//ఏప్రిల్ 25: ప్రజా దర్బార్ వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైరా కొత్తబస్టాండ్ లో కొబ్బరి బొండాలు అమ్ముకుంటున్న ధనలక్ష్మికి మరియు సోడా వ్యాపారం చేస్తున్న బొడ్డు మోహన్రావుకు ఎండ వేడిమి తట్టుకొని వ్యాపారం చేసుకునే విధంగా రెండు గొడుగులను లయన్స్ క్లబ్ సభ్యులు అందించారు. ఈ సందర్భంగా రీజియన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర రావు 12 వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వివిధ రకాలుగా వీధి వ్యాపారాలు చేసుకుంటున్న ప్రతి చిరు వ్యాపారలకు ప్రతి సమ్మర్లో మమ్మల్ని సంప్రదించిన వీధి వ్యాపారులందరికీ గొడుగులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అవసరం లేనిచో తిరిగి ఇంకొకరికి ఇచ్చే విధంగా గొడుగులు భద్రపరిచి వేరే వారికి అందిస్తామని అన్నారు. ఇప్పటివరకు దాదాపు ఈ రెండు నెలల కాలంలో పది గొడుగులను అందించామని తెలిపారు.గొడుగు రెండు రకాలుగా ఉపయోగపడుతుందని ఎండ వేడిమి కి వర్షానికి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. గొడుగును ఉపయోగించని వారిని గుర్తించి మరల వెనక్కి తీసుకొని వేరే వారికి అందిస్తామని కూడా ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ క్లబ్ సభ్యులు మిట్టపల్లి రాఘవరావు సుగ్గల మాధవి తదితరులు పాల్గొన్నారు.




## కాలనీల అభివృద్ధి మరియు నీటి సంరక్షణపై సైబరాబాద్ మున్సిపల్ అధికారుల సమీక్షా సమావేశం



చందానగర్ ఏప్రిల్ 25 ప్రజాదర్బార్ : సైబరాబాద్ పరిధిలోని కాలనీల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన మరియు పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఈరోజు మున్సిపల్ కమీషనర్ శ్రీజన , జోనల్ కమీషనర్ హేమంత్ బోర్కడే ఇతర ఉన్నతాధికారులతో కలిసి వివిధ కాలనీ అసోసియేషన్ల ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చర్చించిన ప్రధాన అంశాలు నీటి పొదుపు – ఇంకుడు గుంతల నిర్మాణం: రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి వృధాను అరికట్టాలని అధికారుల కోరారు. ప్రతి ఇంట్లో మరియు కాలనీ ఖాళీ ప్రదేశాలలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ( రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్) ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీనివల్ల భూగర్భ జల మట్టం పెరుగుతుందని, భవిష్యత్తులో నీటి ఎద్దడి ఉండదని వివరించారు. పార్కుల అభివృద్ధి కాలనీలలోని పార్కులను సుందరీకరించడంతో పాటు, పచ్చదనాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పార్కులలో వాకింగ్ ట్రాక్‌లు, పిల్లల ఆటస్థలాలు మరియు సరైన లైటింగ్ వ్యవస్థ ఉండేలా చూడాలని కాలనీ అసోసియేషన్లకు సూచించారు. పరిశుభ్రత మరియు వ్యర్థాల నిర్వహణ. చెత్తను ఎక్కడికక్కడ వేయకుండా, తడి–పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. కాలనీలను 'జీరో వేస్ట్' జోన్లుగా మార్చేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. కాలనీ అసోసియేషన్ల భాగస్వామ్యం: స్థానిక సమస్యల పరిష్కారంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్లు క్రియాశీలక పాత్ర పోషించాలని, అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ కాలనీల అభివృద్ధికి తోడ్పడాలని కమీషనర్ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధికారులు, సర్కిల్ స్థాయి అధికారులు మరియు వివిధ కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# డీటీఎఫ్ విద్యా సదస్సును విజయవంతం చేయండి

## -డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి-డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

## వి. రాజిరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా

## అమ్మాయిలకు ఉచిత కరాట శిక్షణ మాస్టరు స్వాతి రవి

నాగర్ ర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా దర్బార్) నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్ లో ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు జిల్లా తైక్వాండో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అమ్మాయిలకు ఉచిత కరాటే, తైక్వాండో ,శిక్షణ ఇవ్వబడును అని మాస్టరు.స్వాతి రవి తెలిపారు అమ్మాయిలకు 6 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల పై వారికి కూడా కరాటే శిక్షణ ఇవ్వబడును నేడు అమ్మాయిలపై ఏదో ఒక చోట దాడులు, అత్యాచారాలు, వేధింపులు ,హత్యలు జరుగుతున్నాయి వీటిని ఎదుర్కోవడానికి విద్యార్థినిలు, యువతులు, మహిళలు, కరాటే శిక్షణ నేర్చుకోవాలని సూచించారు అమ్మాయిలు తన తాను రక్షించుకోవడానికి సెల్ఫ్ డిఫెన్స్, పంచ పవర్, కిక్స్ , బ్లాక్స్, ఫిట్నెస్ , కర్ర సాము, నాన్ చాక్ వాటిపై అమ్మాయిలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది ప్రతి ఒక్కరూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు మా దగ్గర కరాటే శిక్షణ నేర్చుకుంటున్న అమ్మాయిలు జిల్లాస్థాయిలో రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించడం జరిగింది ఆమె తెలిపారుఇతర వివరాల కోసం 9703047933,9966979309 ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించాలనికొరారు




హుజురాబాద్ /జమ్మికుంట ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రజా దర్బార్): ఉమ్మడి కరీంనగర్ జిల్లా డీటీఎఫ్ శాఖలు సంయుక్తంగా ఈ నెల 28-04-2026, మంగళవారం రోజున కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మహత్తర విద్యా సదస్సును విజయవంతం చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు ఆవాల నరహరి ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, ప్రజాసంఘాల నాయకులను కోరారు. ఈ రోజు జమ్మికుంట మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యా సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో విద్యా రంగం అనేక మార్పులు, సవాళ్లను ఎదుర్కొంటోందని, ప్రభుత్వ విధానాలు, ప్రైవేటీకరణ ప్రభావం, నాణ్యమైన విద్య అందుబాటు వంటి కీలక అంశాలపై సమగ్ర చర్చ అవసరమని తెలిపారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో "తెలంగాణ విద్యా రంగం – – వర్తమానం, భవిష్యత్తు, సవాళ్లు" అనే ప్రధాన అంశంపై ఈ విద్యా సదస్సు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో జరుగుతున్న మార్పులు, విద్యార్థుల భవిష్యత్తుపై వాటి ప్రభావం, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, ఉపాధ్యాయుల పాత్ర వంటి అంశాలపై ఈ సదస్సులో విస్తృత చర్చ జరుగుతుందని అన్నారు. ఈ సదస్సుకు వీక్షణం పత్రిక సంపాదకులు ఎన్. వేణుగోపాల్ ముఖ్య వక్తగా హాజరై ప్రస్తుత విద్యా పరిస్థితులపై విశ్లేషణాత్మకంగా మాట్లాడనున్నారని తెలిపారు. ఆయన ప్రసంగం ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, విద్యా రంగంపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ మార్గ దర్శకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. విద్యా సదస్సు అనంతరం రాజిరెడ్డి అభినందన కార్యక్రమం ఉంటుందని కావున ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ విద్యా సదస్సును విజయవంతం చేయాలని, అలాగే ప్రస్తుత విద్యా పరిస్థితులపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మండల విద్యాశాఖాధికారి హేమలత , డీటీఎఫ్ మండల అధ్యక్షులు బి. వేణుగోపాల్, హరీష్ కుమార్, అనూష, పద్మ , బలరాం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేటలో ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం..

పెద్ద శంకరంపేట్ ఏప్రిల్ 25 (ప్రజా దర్బార్) పెద్ద శంకరంపేట పట్టణంలోని శ్రీ గోదా సహిత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణల నడుమ, శాస్త్రోక్త విధానంలో కళ్యాణం ఘనంగా జరిగింది. ఆలయం ఆవరణం పుష్పాలతో, విద్యుత్ దీపాలతో అలంకరించి పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. భక్తులు తెల్లవారుజామున నుంచే ఆలయానికి తరలి వచ్చి స్వామివారిని దర్శించుకొని కళ్యాణ మహోత్సవంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. మంగళ వాద్యాలు, భక్తి గీతాల నడుమ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ సంగ్రామ్ మహా రాజు పాల్గొని భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ ధర్మకర్త విగ్రం మంజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చక్కగా నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తుల కోసం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించగా, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు..





# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం ఆరాధన ఉత్సవాలు

రేగోడు,ఏప్రిల్ 25:( ప్రజా దర్బార్) మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయానికి తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన మహోత్సవాలలో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా . పూజారి శివకుమార్ చారి. మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యక్ష పూజలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలి అని ప్రత్యక్ష పూజలు నిర్వహించిన మంత్రి దామోదర రాజనరసింహ. ఈ కార్యక్రమంలో రైకోడ్ పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబరావ్. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఫర్విన్ సుల్తానా చోటు మియా.



మాజీ ఎంపిటిసి నరేందర్ మాజీ సర్పంచ్ విజయభాస్కర్. వట్టుపల్లి. డైరెక్టర్లు. శ్రీధర్ గుప్తా ఫాజిల్. భద్రారెడ్డి సంగమేశ్వర్. పోలీస్ కృష్ణ. చిదిరే కృష్ణ. మండల సర్పంచులు. పి ఎ సి ఎస్ డైరెక్టర్లు. ఎంపీటీసీ లు వార్డు మెంబర్లు.కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పెద్ద శంకరంపేటలో మలేరియా దినోత్సవం

పెద్ద శంకరంపేట్, ఏప్రిల్ 25: (ప్రజా దర్బార్) ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మలేరియా వైద్యాధికారిణి డాక్టర్ నవ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మలేరియా నివారణ చర్యలపై ప్రజలకు వివరించారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది, స్థానికులతో కలిసి శంకరంపేట వీధుల్లో ర్యాలీ నిర్వహించి వ్యాధి నిర్మూలనపై చైతన్యం కల్పించారు. దోమల పెరుగుదలను అరికట్టడం, పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వైద్యుడు డాక్టర్ వికాస్, పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్ పుష్పలత, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# నేడు రామలింగాపురంలో గంగమ్మ తల్లి ఆలయ ప్రారంభం...



కారేపల్లి, ప్రజాదర్బార్ ఎప్రిల్ 25సింగరేణి మండలంలోని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ (రామలింగాపురం) లింగం బంజర గ్రామం లో నూతనంగా నిర్మాణం చేసిన గంగమ్మ తల్లి ఆలయం, ఆలయంలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహణ కమిటీ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం ఐదు గంటలకు వేద పారాయణం గణపతి పూజ, 10: 32 నిమిషాలకు యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట అనంతరం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు ప్రతిష్ట కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పూజారి బ్రహ్మశ్రీ అను గోజు వీరభద్రచార్యులు తెలిపారు. ఈ ఆలయ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# అల్వాల్ ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం

అల్వాల్, ఏప్రిల్ 25 : ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏటా ఏప్రిల్ 25 న నిర్వహిస్తారని. మలేరియా వ్యాధి నిర్మూలనకు ప్రజలలో ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశం అని అల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లు తెలిపారు. శనివారం అల్వాల్ సర్కిల్ లో మలేరియా నివారణ పై సిబ్బందితో ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మలేరియా నివారణకు ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవాలని దోమల నివారణ ఇంటి పరిసరాల ను శుభ్రం చేసుకోవాలన్నారు. నీరు నిలవకుండా చూసుకోవాలని, కుండలు కూలర్లలో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, దోమలు పెరగకుండా కిటికీలకు మెష్లను అమర్చుకోవాలని, దోమతెరలు వాడటం శ్రేయస్కరమని తెలిపారు. ముఖ్యంగా మలేరియా అనాఫిలిస్ అనే ఆడ దోమ కుట్టడం వలన వ్యాప్తిస్తుందని దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో డి ఈ ఈ సత్యనారాయణ, ఏ ఈ సమీర్, సూపర్వైజర్లు వేలు, గణేష్, రాజు సిబ్బంది పాల్గొన్నారు.




# క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక
## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి -- అధ్యక్షుడు గట్టయ్య



రామకృష్ణాపూర్, ఏప్రిల్ 25 (ప్రజా దర్బార్): క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో అధ్యక్షుడిగా పిలుమాల్ల గట్టయ్య, ప్రధాన కార్యదర్శిగా మారపల్లి వేణుగోపాల్ రెడ్డి, కోశాధికారిగా అరెల్లి గోపికృష్ణలను ఎంపిక చేశారు. ముఖ్య సలహాదారుగా ఈదునూరి సారంగారావును నియమించగా, గౌరవాధ్యక్షులుగా ఆరంధ స్వామి, వెంగళదాస్ సంతోష్, తాండ్ర సతీష్ల ను ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్గా కలువల శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టగా, ప్రచార కార్యదర్శిగా నాంపల్లి గట్టయ్యను ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా గంగారపు గౌతమ్ కుమార్, పిడి రాజేంద్ర ప్రసాద్, కొండ శ్రీనివాస్, బండ అమర్నాథ్ రెడ్డి, పురుషోత్తం గంగులు యాదవ్లు, సహాయ కార్యదర్శులుగా నెల్లూరి శ్రీనాథ్, నాసబత్తుల ప్రవీణ్, దాసరి స్వామి ఎన్నిక య్యారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కొమ్ము సదానందం, దుర్గం వెంకట స్వామి, మోరె రవీందర్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గట్టయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయడంతో పాటు ఇళ్ల స్థలాల సాధన, ప్రెస్ క్లబ్కు నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రెస్ క్లబ్ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు సభ్యులందరూ సహకరించాలని కోరా రు. కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులను శాలు వాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# డీలిమిటేషన్పై కేంద్రం కుట్ర
## -సీపీఎం నేత కల్లూరి మల్లేశం విమర్శ

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్, ఏప్రిల్ 25: డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేయాలని చూస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం విమర్శించారు. శనివారం చౌటుప్పల్లో సీపీఎం మండల,పట్టణ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్లో ఆయన మాట్లాడారు. జనాభా నియంత్రణ పాటించి అభివృద్ధి సాధించిన దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గించి,ఉత్తరాది రాష్ట్రాలకు పెంచడం అన్యాయమని అన్నారు. ఇది దక్షిణాది రాష్ట్రాల రాజకీయ అస్తిత్వంపై దాడి అని వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రం చిత్తశుద్ధి లేదని,అమలు విషయంలో ఆలస్యం చేస్తూ మహిళలను మోసం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రాల హక్కులను హరించే కేంద్ర ధోరణిని సీపీఎం సహించబోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,



రాయగిరి కిష్టయ్య,సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు,పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం సీనియర్ నాయకులు ఆదిమూలం నందీశ్వర్, చెరుకు లక్ష్మమ్మ,కొంతం సుశీల,బాలరాజు, అంజిరెడ్డి, మహేష్, సాలయ్య,వెంకటేష్, శ్రీనివాసరెడ్డి, మల్లేశం, బాలరాజు,పార్టీ నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.

# జనాభా స్వీయ గణనను చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ

వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్ 25(ప్రజాదర్బార్) జిల్లాలోని అధికారులు, ఉద్యోగులు, విద్యావంతులందరూ జనాభా స్వీయ గణనను చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి తెలిపారు. శనివారం జనాభా స్వీయ గణపై కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి మండల స్థాయి అధికారులతో జూమ్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనాభా స్వీయ గణన ప్రక్రియను ఈనెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు పోర్టల్ అందుబాటులో ఉంటుందన్నారు. తప్పనిసరిగా అధికారులు,



విద్యావంతులు స్వీయ నమోదు చేసుకుని సరి అయిన సమాచారాన్ని ఇచ్చి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. నమోదు చేసుకున్న తర్వాత తమ ఫోన్ నెంబర్ కు వచ్చిన ఎస్ఇఐడి ని భద్రపరచుకొని ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్ కు తెలియజేయాలని, మీరు ఇచ్చిన సమాచారాన్ని ఎక్కడ కూడా బహిర్గతపరచడానికి వీలు ఉండదని, అత్యంత గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు. జూమ్ మీటింగ్ లో సిపిఓ వెంకటేశ్వర్లు, డీఈఓ రేణుకా దేవి, డిపిఓ జయసుధ, మెప్మా పిడి రవికుమార్ , మాస్టర్ ట్రైనర్ వీరకాంతం వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి వైభవంగా అర్చనలు అభిషేకాలు
# -అంజన్న మాలాధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ

మంగపేట, ఏప్రిల్ 25 ( ప్రజాదర్బార్): ములుగు జిల్లా మంగపేట మండలంలోని పలు గ్రామాలలో గల ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ మాల ధరించిన భక్తులు స్వామివారికి ఇష్టమైన శనివారం ఉదయం మూలవిరాట్లకు 12 రకాల అభిషే కాలు, 10 రకాల అర్చనలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆలయాల అర్చకులు అంజన్న మాల ధరించిన స్వాములు చేత వైభవంగా నిర్వహించారు. మంగపేట మండలంలోని కమలాపురం ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం, మంగపేటలోని ఉమా చంద్రశేఖర స్వామి ఆలయం ఆవరణంలో గల భక్తాంజనేయ స్వామికి, బోర్ నర్సాపురంలో ఆంజనేయ స్వామికి, నడిమిగూ డెంలో శ్రీ ఆంజనేయ స్వామికి, దేవనగరంలో, రాజు పేట లో, రమణక్కపేటలో, మల్లూరు లో ఆంజనే యస్వామి దేవాలయంలో సింధూరాభిషేకం, ఆకు పూజ, సింధూర ధారణ, పలు రకాల రంగులతో అర్చనల ను శాస్త్ర ప్రకారంగా సుమారు రెండు గంటల పాటు నిర్వ హించారు. అనంతరం మూలవిరాట్లకు తమల



పాకులతో జిల్లేడు పూలతో ప లు రకాల పాళ్లతో సుందరంగా అలంకరించి, శ్రీ హనుమాన్ అష్టోత్తర శతనామావళి, ఆంజనేయ దండకం, హనుమాన్ చాలీసా పూజలను, జపమాలను చదివి తమ భక్తి భక్తిశ్రద్ధలతో చాటుకున్నారు. అనంతరం అర్చకులు అంజన్న స్వాములకు దైవదర్శనాలు గావించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఇక మంగపేటలో అంజన్న మాల ధరించిన భక్తులు భజన గీతాలు, నృత్యాలు చేసి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాలలో గురుస్వాములు వేల్పుల సురేష్, గోపి యాదవ్ ల ఆధ్వర్యంలో సుమారు 60 మంది అంజన్న మాల ధరించిన స్వాములు పాల్గొన్నారు.

## హౌస్ సెన్సస్ ట్రైనింగ్ ముగింపు



మహాదేవపూర్, ప్రజాదర్బార్,ఏప్రిల్ 25,2027జనాభా గణన కార్యక్రమం నిర్వహించడం కోసం మండలంలోని 30 మంది ఎన్యూమరేటర్లకు,సూపర్వైజర్లకు తేది 23.నుండి 25వరకు మే నెల 11వ తేది నుండి జూన్ 9వ తేది వరకు చేపట్టాల్సిన ఇండ్ల గణనకు సంబందించిన విధుల నిర్వహణ, గణన విధానం మరియు ఆన్లైన్ యాప్ లో సేకరించాల్సిన అంశాలపై మూడు రోజులపాటు ఫీల్డ్ ట్రైనర్స్ బి.ప్రభాకర్ రెడ్డి బి.రఘునాథరెడ్డి కు శిక్షణనిచ్చారు.చివరి రోజు ముగింపు కార్యక్రమంలో మహాదేవపూర్ తహసీల్దార్ సత్యనారాయణ స్వామి మాట్లాడుతూ ప్రతీ ఉపా

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య:మంత్రి గడ్డం వివేక్
# చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి: కలెక్టర్ ప్రతిమా సింగ్

## నారాయణపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమం ప్రారంభం

నర్సాపూర్ నర్సాపూర్ ఏప్రిల్ 25 ( ప్రజా దర్బార్) ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని కార్మిక శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం నర్సాపూర్ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో ప్రజా పాలన, 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బడిబాట కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ముఖ్యంగా ప్రతి పాఠశాలలో బాలికల కోసం ప్రత్యేకంగా మరుగుదొడ్లు ,మూత్రశాలలు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని




కలెక్టర్ ను ఆదేశించారు. విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేయడం జరిగిందని ఈ సెంటర్ ద్వారా శిక్షణ పొంది ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని సూచించారు. అనంతరం కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా చదువులో వెనకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం పాటు పలు సూచనలు సలహాలు చేయడం జరుగుతుందని ఆ మె తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి మున్సిపల్ చైర్మన్ లక్ష్మి రాజు యాదవ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, ఎంఈఓ తారా సింగ్ గ్రామ సర్పంచ్ దేవి సింగ్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర బీజేపీ మహిళ మోర్చ ఉపాధ్యక్షురాలిగా కంజుల సుగుణ రెడ్డి

మేడిపల్లి,ఏప్రిల్25(ప్రజాదర్బార్) : మాల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ మేడిపల్లి డివిజన్కు చెందిన కంజుల సుగుణ రెడ్డి రాష్ట్ర బీజేపీ మహిళ మోర్చ ఉపాధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఈ నియామకంతో స్థానిక బీజేపీ శ్రేణుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా సుగుణ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్,కేంద్ర మంత్రి బండి సంజయ్, సీనియర్ నాయకుడు గంగిడి మనోహర్ రెడ్డి,రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్ప రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నాపై ఉంచిన ఈ బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తున్నాను. మహిళల సాధికారత కోసం మరింత కృషి చేస్తాను.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అంకితభావంతో పనిచేస్తాను. మహిళలకు రాజకీయంగా మరింత అవకాశాలు కల్పించే దిశగా నా వంతు కృషి చేస్తాను ఆమె స్పష్టం చేశారుతన ఎదుగుదలకు అండగా నిలిచిన స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేస్తామని ఆమె పేర్కొన్నారు.



# సమాజంలో మీడియా పాత్ర కీలకం:జిల్లా కలెక్టర్

వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్25(ప్రజాదర్బార్) సమాజంలో మీడియా పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు నందు నూతన మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడు తూ.... అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, జి ఓ నెం.252 ప్రకారము నియమ నిబం ధనలు పాటించాలని అన్నారు. మీడియా ప్రతిని ధులు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తారని




అన్నారు. కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించి మీడియా వ్యవస్థ పై ప్రజల నమ్మకాన్ని పెంపొందించాలని ఆయన అన్నారు. సమావేశంలో సభ్యులు తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశా రు. ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారి చెన్నమ్మ, కమిటీ సభ్యులుగా రవి శంకర్, రఘు, మల్లేశం, ప్రహ్లాద చారి, పాపి రెడ్డి, శ్రీనివాస్, ఎ పి ఆర్ ఓ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నేతల పరామర్శ



గోవిందరావుపేట, ఏప్రిల్ 25(ప్రజాదర్బార్):మండల కేంద్రానికి చెందిన గొల్లపల్లి కృష్ణమూర్తి, కొప్పాక జయలక్ష్మి, శేషమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాలను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ పరామర్శించారు. మంత్రి సీతక్క ఆదేశాలు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 3000 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ, మంత్రి సీతక్క ఎల్లవేళలా అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జోగా నాయక్, ఉప సర్పంచ్ పెండెం శ్రీకాంత్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ రామచంద్రపు వెంకటేశ్వర రావు, సూరపనేని సాయిబాబు, జంపాల చంద్రశేఖర్, తుమ్మల శివ తదితరులు పాల్గొన్నారు.

# చెమటకాయలు పోవాలంటే..

ప్రతి ఒక్కరూ ఎదుర్కొనే అతి ముఖ్యమైన సమస్యల్లో చెమటకా యలు ఒకటి. వీటి కారణంగా చర్మం దురద పెట్టటమే కాకుండా మృదుత్వాన్నికోల్పోతుంది. కొన్ని సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే చాలా సులభంగా చెమటకాయల నుంచి బయట పడొచ్చు.

పెరుగు : చెమట కాయలు ఉన్న ప్రదేశంలో చల్లని పెరుగుని అప్లై చేసి 15 నిమిషాలు ఉంచాలి. తరువాత చల్లని నీటితో కడిగేసి మెత్తటి బట్టతో అద్దాలి. పెరుగులో సహజంగాఉండేయాంటీ బ్యాక్టీరి యల్,యాంటీ ఫంగల్ ప్రాపర్టీస్ చెమటకాయలు రాకుండా చేస్తాయి. రోజ్ వాటర్ : 200 ఎంఎల్ రోజ్ వాటర్‌లో నాలుగు టేబుల్ స్పూన్ల తేనె, 200 ఎంఎల్ ప్యూర్ వాటర్ కలపాలి. బాగా కలిపి ఐస్ ట్రేలో పోసి ఫ్రీజ్ చేయాలి. ఇవి క్యూబ్స్‌లా అయ్యాక నాలుగైదు క్యూబ్స్ తీసుకుని పల్చని మస్లిన్ బట్టలో చుట్టి చెమట కాయలు ఉన్న ప్రదేశంలో మృదువుగా అద్దాలి. రోజ్ వాటర్ చర్మం పీహెచ్ బ్యాలెన్స్‌ని మెయింటెయిన్ చేస్తుంది. ఎక్కువగా ప్రొడ్యూస్ అయ్యే ఆయిల్‌ని కంట్రోల్ చేస్తుంది.

గంధం : గంధానికి చల్లని ఫుల్ ఫ్యాట్ మిల్క్ కలిపి ఆ మిశ్రమాన్ని చెమట కాయలు ఉన్న ప్రదేశంలో పట్టించి గాలికి ఆరనివ్వాలి. ఆ తరువాత చల్లని నీటితో కడిగేయాలి. ముల్తానీ మిట్టి : మూడు టేబుల్ స్పూన్ల ముల్తానీ మిట్టిలో రెండు టీ స్పూన్ల పుదీనా పేస్ట్ కలిపి తగినన్ని చల్లని పాలు పోసి స్మూత్ పేస్ట్ తయారు చేయాలి. ఈ మిశ్రమాన్ని చర్మం మీద అప్లై చేసి గాలికి ఆరనివ్వాలి. ఆ తరువాత చల్లని నీటితో కడిగేయాలి.

కలబంద : చెమటకాయలు ఉన్న ప్రదేశంలో కొంచెం కలబంద గుజ్జు రాస్తే త్వరగా తగ్గిపోతాయి. కలబందలో ఆస్ట్రిజెంట్ లక్షణాలు ఉండటం వలన చెమటకాయలు త్వరగా తగ్గటానికి సహాయపడతాయి.

# 17 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలన్నదే ముఖ్య మంత్రి లక్ష్యం

## ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

### 15 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు





నర్సాపూర్ ఏప్రిల్ 25 ( ప్రజా దర్బార్) కాంగ్రెస్ ప్రభుత్వ ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలకు 17 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు,గనులు, భూగర్భ శాస్త్ర మంత్రిత్వ శాఖల, మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం నర్సాపూర్ మున్సిపాలిటీలో 6 ,5 వార్డుల లోనూతనంగా నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇండ్లను మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై కలెక్టర్ ప్రతిమ సింగ్ ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్ లతొ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నర్సాపూర్ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని ప్రస్తుతం కొన్ని ఇండ్లు పూర్తి అయి ప్రారంభించడం జరిగిందని, మరికొన్ని ఇండ్లు వివిధ దశల్లో పనులు కొనసాగుతున్నాయని ఆ యన తెలిపారు, వచ్చే సంవత్సరం మరో 2500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను 100% పూర్తి చేసే విధంగా అధికారులు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. అర్హత ఉండి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్న వారికి కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచి ఇల్లు నిర్మించుకునే విధంగా కృషి చేయాలని సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ 10 సంవత్సరాల కాలంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని మోసం చేసిందన్నారు. అదేవిధంగా నర్సాపూర్ మున్సిపాలిటీ లో 15 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మెదక్ కలెక్టర్ ప్రతిమా సింగ్ తో కలిసి అభివృద్ధి పనులకు మంత్రి వివేక్ వెంకటస్వామి శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు సేవాభావంతో పనిచేయాలని అన్నారు. నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి 15 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా మున్సిపల్ పాలకవర్గం చైర్మన్ ,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు ప్రతిరోజు సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు. మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ప్రజలతో నిత్యం ఉంటూ ఉదయం, సాయంత్రం సమయం కేటాయిస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, మెదక్ ఆర్డీవో రమాదేవి ,మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్ వైస్ చైర్మన్ వనముల బుచ్చేష్ యాదవ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ,కౌన్సిలర్లు శ్రీకాంత్, నిరంజన్ దాస్, లలిత బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్ 25.గణపురం మండల కేంద్రంలోని రైతువేదికలో మండలానికి చెందిన లబ్ధిదారులకు 47 మందికి 47,05,452/- రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే సత్యనారాయణ రావు పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని గణపురం, పరశురాంపల్లి,గొల్లపల్లి,చల్వార్ లక్ష్మారెడ్డిపల్లి గ్రామాలలో పి.ఎ.సి.ఎస్ మరియు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర 2389/- రూపాయలతో పాటుగా బోనస్ 500 రూపాయలు ఇస్తుందని తెలిపారు, వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పిఎం 18 నుండి 20 వరకు మరియు బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని ఇలా చేయడం వల్ల ధాన్యంలో తాలు ఉండదని తెలిపారు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు అలాగే కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు, కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డి.ఎం సివిల్ సప్లై రాములు , వ్యవసాయ శాఖ అధికారులు, డిసిఓ,ఎమ్మార్వో, ఎంపీడీవో,స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మల్లారెడ్డి కాలనీలో కొనసాగుతున్న సీసీ రోడ్ల పనులు



అల్వాల్, ఏప్రిల్ 25 (ప్రజాదర్బార్): అల్వాల్ పట్టణ పరిధి కౌకూర్ లోని మల్లారెడ్డి కాలనీ మల్లారెడ్డి కాలనీలో రూ 33 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వచ్చిన ఎన్నికల హామీ మేరకు పనులు ప్రారంభమయ్యాయని స్థానిక కాంగ్రెస్ నాయకుడు తుడిమెల్ల మల్లికార్జున్ తెలిపారు. ఈ పనులతో కాలనీలో రవాణా సౌకర్యం మెరుగుపడనుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# 22 శాతం మందికే లక్ష పైన ఆదాయం

హైదరాబాద్, : తెలంగాణలో కులగణన రిపో ర్టులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. రాష్ట్రం లోని 78 శాతం కుటుంబాలకు ఆదాయం ఏడాదికి రూ. లక్ష కంటే తక్కువగానే ఉందని తెలిపింది. అదే సమయంలో తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ వర్గాలు.. అగ్రవర్ణాల కంటే 3 రెట్లు వెనుకబడి ఉన్నాయని తేలింది. అదే సమయంలో మొత్తం 242 కులాలు ఉండగా.. అందులో 135 కులాలను అత్యంత వెనుకబ డినవిగా గుర్తించారు.తెలంగాణలో కొన్ని రోజుల క్రితం నిర్వహించిన కులగణన సర్వేకు సంబంధించిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నివేదికలో రాష్ట్రంలో కులాలకు సంబంధించిన సమగ్ర సమాచారం బయటికి వచ్చింది. ఈ క్రమం లోనే రాష్ట్రంలో మొత్తం 3.55 కోట్ల మంది ప్రజలు ఉన్నారని వెల్లడించింది. అంతేకాకుండా కులాలకు సంబంధించి కూడా కీలక విషయాలు వెలుగు లోకి వచ్చా యి. అదే సమయంలో విద్య, ఆర్థిక రంగాల్లో చాలా కుటుంబాలు వెనుకబడి ఉన్నాయని ఈ రిపోర్టు తెలిపింది. తెలంగా ణలోని మొత్తం 242 కులాల్లో 135 కులాలు అత్యంత వెనుకబడినవిగా ప్రభుత్వం గుర్తించింది. రాష్ట్ర జనాభాలోని 67 శాతం మంది ప్రజలు ఈ 135 కులాలకు చెందిన వారేనని వెల్లడైంది. ఇక రాష్ట్ర సగటు కంటే ఈ కులాలు ఎక్కువగా వెనుకబడి ఉ ండటం తీవ్ర ఆందోళన కలిగించే అంశంగా మారింది. మరీ ముఖ్యంగా ఎస్టీల్లో 99 శాతం.. ఎస్సీల్లో 97 శాతం..బీసీల్లో 71శాతం మంది ప్రజలు. .తెలంగాణ రాష్ట్ర సగటు కంటే చాలా వెనుక బడి ఉ ండటం మరింత ఆందోళన కలిగిస్తోం ది. ఇక అగ్రవర్ణాలకు చెందిన 18 కులాలు రాష్ట్ర సగటు కంటే మెరుగైన స్థితిలో ఉన్నాయని సీబీఐ ర్యాంకింగ్స్ చెబుతున్నాయి. ఇక రాష్ట్రంలోని 78.2 శాతం కుటుంబాల సంవత్సర ఆదాయం రూ.లక్ష కంటే తక్కు వగానే ఉన్నట్లు ఈ నివేదిక విస్తుపోయే నిజాలను బహిర్గతపరిచింది.

# మే 4 నుంచి 8 వరకు రైతు వారోత్సవాలు: జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ




వికారాబాద్ జిల్లాప్రతినిధి ఏప్రిల్ 25(ప్రజాదర్బార్) 15 రోజుల్లోగా రైతుల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మే 4 నుండి 8వ తేదీ వరకు నిర్వహించే రైతు వారోత్సవాలలో చేపట్టాల్సిన వివిధ అంశాలపై వ్యవసాయ అనుబంధ శాఖల అధికారుల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో ఇప్పటివరకు రైతుగా నమోదు చేసుకొని వారిని గుర్తించి మే 10లోపు నమోదు చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాల న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రైతు భరోసా, రైతు బంధు పథకాలు రైతులకు అందాలంటే తప్పనిసరిగా రైతు నమోదు చేపట్టాలనే విషయాన్ని రైతుల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డుతో అనుసంధా నం అయ్యే విధంగా రైతులు నమోదు చేసుకునే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని వారోత్సవాల్లో భాగంగా చేపట్టవ లసిన అంశాలపై కార్యచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతు నమోదు ప్రక్రియకు సంబంధించి రోజు తమ నివేదికలు సమర్పిం చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి రైతులకు వివరిస్తూ, ఇప్పటికీ ప్రభుత్వ పథకాలు పొందని వారిని గుర్తించి అందరికీ చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, తూనిక, తేమ యంత్రాలతో పాటు టార్పాలిన్, గోనె సంచులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సన్న రకం వరిని సాగు చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని, సన్న రకం వరి సాగు 30 శాతానికి చేరే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయం, ఉద్యానవన పంటలు, ఆయిల్ ఫాం సాగుకు రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. రైతులు నానో యూరియానువాడే విధంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అధికంగా యూరియా వాడడం వల్ల జరిగే అనర్థాలపై కూడా రైతులకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు విత్తన నాణ్యత , నకిలీ, అనధికారిక పత్తి విత్తనాల నియంత్రణకై జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో 'టాస్క్ ఫోర్స్ బృందాల' ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ అధికారు లకు సూచించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి, వ్యవసాయ అధికారి రాజరత్నం, డిహెచ్ ఎస్ఓ సత్తార్, డిసిఓ నాగార్జున, డిఎంసిఎస్ మోహన్ కృష్ణ, డిసిఎస్ఓ సుదర్శన్, డివిఏహెచ్ఓ సదానందం, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు

# ఇంటర్ ఫలితాల్లో పురోగతి సాధించాలి: జిల్లా కలెక్టర్



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 25: జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ఫలితాలలో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లతో ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ, గత పరీక్షల ఫలితాలు, ఇతర అంశాలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత పరీక్షల ఫలితాల్లో ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఫలితాల్లో గణనీయమైన మెరుగుదల ఉండాలని, గత సంవత్సరం కంటే మెరుగైన ప్రదర్శన కనబరచాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం కళాశాలల వారీగా, సబ్జెక్టుల వారీగా ప్రత్యేక వ్యూహాలను రూపొందించాలని ఆదేశించారు. గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ వంటి ఏ సబ్జెక్టుల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ అవుతున్నారో గుర్తించి, ఆయా సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించేలా పర్యవేక్షించాలని ప్రిన్సిపాల్‌లను ఆదేశించారు. విద్యాబోధనను పర్యవేక్షించేందుకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో కూడిన ప్రత్యేక ప్యానెల్‌ను ఏర్పాటు చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని ఆదేశించారు. ఈ ప్యానెల్ బృందాలు క్రమం తప్పకుండా కళాశాలలను సందర్శించి, బోధనా విధానాలను, విద్యార్థుల పురోగతిని పర్యవేక్షిస్తాయని తెలిపారు. అనంతరం కళాశాలల వారిగా ఫలితాలపై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గణేష్ జాదవ్, సెక్టోరల్ అధికారి ప్రత్యూష, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.



# కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

## -ముఖ ఆధారిత హాజరు రద్దు చేయాలని డిమాండ్




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాద ర్బార్, ఏప్రిల్ 25: ఎండ తీవ్రత మధ్య పనిచేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ విమర్శించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ...పని ప్రదేశాల్లో ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా రోజుకు రెండుసార్లు ముఖ ఆధారిత హాజరు తీసుకోవడం వల్ల సాంకేతిక సమస్యలతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని,దాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తాగునీరు,మెడికల్ కిట్ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజుల పని,రోజుకు రూ. 800 కూలీ ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని అన్నారు. ప్రమాద బీమా,వైద్య సౌకర్యాలు కూడా అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్మికులు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు సమర్పించారు. కార్యక్ర మంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురా లు కొలిచెలమ ప్రసన్న,మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ సిఐటియు మండల కన్వీనర్ బండారి శ్రావ ణ్,మండల నాయకులు ఎస్.డి ఉమర్,ఫీల్డ్ అసిస్టెం ట్లు,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు నర్సింహ,లత,శివకుమార్, శ్రీరాములు, సత్యలక్ష్మి, సబిత,లావణ్య,దీపిక,సంఘం నాయకు లు,కార్మికులు పాల్గొన్నారు.

# ఎఫ్-450 జీఎస్ ను విడుదల చేసిన బీఎండబ్ల్యూ



హైదరాబాద్, ఏప్రిల్ 25 (ప్రజా దర్బార్) : భారత మార్కెట్ లో కొత్త తరం అడ్వెంచర్ రైడర్ల కోసం బీఎం డబ్ల్యూ ఎఫ్-450 జీఎస్ టూ వీలర్ ను విడుదల చేసినట్లు బిఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్, సీఈఓ హర్దీప్ సింగ్ బ్రార్ శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశంలోని విభిన్న రహదారులు, రైడింగ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రీమియం మోడల్ ఐకానిక్ జీఎస్ డిజైన్ రూపొందించినట్లు చెప్పారు. ఇది అద్భుతమైన పనితీరు, అధునాతన రైడర్ టెక్నాలజీలను మిళితం చేసి, నగర వీధులు, హైవేలు, బహిరంగ మార్గాలలో ప్రయాణించేటప్పుడు ఆత్మవిశ్వా సాన్ని అందిస్తుందన్నారు. ఇందులో 6.5 అంగుళాల టీ.ఎఫ్.టీ డిస్ప్లే, మల్టీ కంట్రోలర్, హీటెడ్ గ్రిప్స్, అడ్జస్టబుల్ హ్యాండ్ లివర్స్, ఏబీఎస్ ప్రొ, డైనమిక్ ట్రాక్షన్ కంట్రోల్, డైనమిక్ బ్రేక్ కంట్రోల్, ఇంజిన్ డ్రాగ్ టార్క్ కంట్రోల్, రైడింగ్ మోడ్స్ ఉన్నాయని తెలిపారు.

# కార్మికుల ఐక్యత వల్లే సమ్మె విజయవంతం,

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,




ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్, 25,ఆర్టీసీ సమ్మె విజయవంతమైన సందర్భంగా జీడిమెట్ల డిపో ఎదురుగా ఆర్టీసీ కార్మికులు సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆర్టీసీ కార్మికులంతా ఒక్కటై జేఏసీగా ఏర్పడి సమ్మెలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేసినందుకే ప్రభుత్వం దిగివచ్చి ఆర్టీసీ కార్మికుల డిమాండ్ల పరిష్కారం కొరకు ఒప్పుకుందని అదే ఐక్యత రానున్న రోజుల్లో చూపెట్టాలని కార్మికులను కోరడం జరిగింది. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను కనీసం చర్చలకు పిలవకపోగా మరింత క్రూరంగా వివరించి అధికారులతో కార్మికుల పైన అనేక ఒత్తిడిలను తీసుకొచ్చి కార్మికులను ఇబ్బందికి గురి చేసిందని ఇప్పటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా పైకి ప్రజా ప్రభుత్వమని చెబుతున్నప్పటికీ కొన్ని చోట్ల నియంత్రిత్వాన్ని అవలంబిస్తుందని కాబట్టి ఆర్టీసీ కార్మికులు మరింత జాగరుకతతో ఉండి కొట్లాడి సాధించిన డిమాండ్ల అమలు కొరకు నిత్యం పోరాడాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసమే సిపిఐ మరియు ఏఐటీయూసీ నాయకత్వం ఎల్లప్పుడూ పనిచేస్తుందని ఇక ముందు కూడా కార్మికుల నిర్వహించే అన్ని కార్యక్రమాలలో భాగస్వాములై ఆర్టీసీని మరింత బలోపేతం చేసుకుందామని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టిసి జేఏసీ చైర్మన్ రాజు, అడ్వైజర్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డానియల్, పాషా, జేఏసీ నాయకులు గోవర్ధన్ బాబు గీత ఖయ్యూం రాజేష్ నరసింహారెడ్డి లతోపాటు పెద్ద ఎత్తున ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు,

# మురుగు నీటికి ఫుల్ డిమాండ్

హైదరాబాద్, : వ్యర్థ జలాల పునర్వి ని యోగం కోసం హైదరాబాద్ జలమండలి వినూత్న కార్యక్రమానికి రెడీ అయింది. గేటెడ్ కమ్యూనిటీల నుంచి శుద్ధి చేసిన మురుగునీటిని ఒక్కో ట్యాంకర్‌కు రూ. 50- రూ. 100 చెల్లించి సేకరించనుంది. ఇందుకోసం ప్రత్యేకంగా 'ఎరుపు రంగు' ట్యాంకర్లను కేటాయించింది. సేకరించిన నీటిని నిర్మాణాలు, పరిశ్రమలు, పార్కుల నిర్వహణకు వాడడం ద్వారా తాగునీటిపై ఒత్తిడిని తగ్గించాలని జలమండలి అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా ప్రజలు జలమండలి నుంచి నీటిని కొనుగోలు చేయడం మనకు తెలుసు. ఇప్పటికే హైదరాబాద్ నగరంలో వేసవి తాపం మె?దలవుగా.. భూగర్భ జలాలు అడుగంటిపోవటంతో నీటికి డిమాండ్ పెరిగింది. భారీగా ట్యాంకర్లు బుక్ చేస్తున్నారు. కానీ ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారింది. గేటెడ్ కమ్యూనిటీల లోని ప్రైవేట్ సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ద్వారా శుద్ధి చేసిన నీటిని జలమండలి తిరిగి కొనుగోలు చేయాలని నిర్ణయిం చింది. ఇందుకోసం ఒక్కో ట్యాంకర్ నీటికి రూ. 50 నుంచి రూ. 100 వరకు చెల్లించేందుకు బోర్డు రెడీ అయింది. హైదరాబాద్‌లోని వివిధ గేటెడ్ కమ్యూనిటీలలో రోజుకు దాదాపు 200 మిలియన్ లీటర్ల మురుగునీటిని శుద్ధి చేస్తున్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారి:జిల్లా కలెక్టర్ హరిత



అసిఫాబాద్ ఏప్రిల్:25 (ప్రజాదర్బార్ )జిల్లాలో 252 జి ఓ ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అంధ జేస్తామని కలెక్టర్ హరిత అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరం లో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటి సమావేశానికి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2026 సవత్సరము నకు గాను కమిటి ఆద్వర్యంలో మొదటి విడతలో 94 నూతన అక్రిడి టేషన్ కార్డులు మంజూరి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అక్రిడిటేషన్ కార్డుల జారి నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అక్రిడిటేషన్ కార్డు కొరకు ధరఖాస్తు చేసుకున్నవారు 252 జి ఓ లో పేర్కొన్న అవసరమైన దృవ పత్రాలను సమర్పించాలన్నారు. డిపిఆర్ఓ ఎస్ సంపత్ కుమార్ , జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు అబ్దుల్ రహమాన్, రవి నాయక్, తుకారాం, సంతోష్, ప్రకాష్ గౌడ్, చంద్రశేఖర్, ఆబిద్ అహ్మద్, వినయ్ కుమార్, బి రాజు, అవినాష్ పాల్గొన్నారు.

# అర్హులైన పాత్రికేయులు అందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు:జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్ 25. అర్హులైన పాత్రికేయులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కలెక్టర్‌ను కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వం మధ్య సమాచార వారధులుగా పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తారని, జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. 2026--2028 సంవత్సరాలకు చెల్లుబాటు అయ్యే అక్రిడిటేషన్ కార్డుల కోసం ఆన్లైన్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన జర్నలిస్టులకు కార్డులు జారీ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా డీపీఆర్వో ఆన్లైన్ దరఖాస్తుల ప్రక్రియపై



వివరాలు వెల్లడించారు. దరఖాస్తుల పరిశీలనలో సంస్థ గుర్తింపు పత్రం, విద్యార్హతలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు మీడియా ప్రతినిధుల నుంచి 330 ఆన్లైన్ దరఖాస్తులు అందాయని, వాటిని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిశీలించాలని డీపీఆర్వోను ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీపీఆర్వో శీలం శ్రీనివాస్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు క్యాతం సతీష్ కుమార్, మంతెన సమ్మయ్య, ఎర్రం సతీష్ కుమార్, మోబిన్ అహ్మద్, జి. సారేశ్వరరావు, పాలకుర్తి మధు తదితరులు పాల్గొన్నారు. సామంతుల శ్యామ్ ప్రసాద్, జల్దీ రమేష్, మహమ్మద్ షమీ, అజ్మీర డాకు నాయక్ సమావేశానికి హాజరు కాలేకపోయారు.

# ట్రాక్టర్ స్టీరింగ్ చేపట్టి దుక్కి దున్నిన మంత్రి జూపల్లి కృష్ణారావు



నాగర్ ర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా దర్బార్) నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లోరాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం పొలం బాట పట్టారు. ఖరీఫ్ సీజన్ ముంగిట, తన సొంత వ్యవసాయ క్షేత్రంలో రైతు అవతారమెత్తి సాగు పనులకు శ్రీకారం చుట్టారు. స్వయంగా ట్రాక్టర్‌ను నడుపుతూ పొలాన్ని దున్ని, విత్తనాలు వేసేందుకు నేలను సిద్ధం చేశారు. రైతుల కష్టాలు తనకు తెలుసని, రైతు దేశానికి వెన్నెముక అని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని అన్నారు. సేద్యాన్ని లాభసాటిగా మార్చే సమగ్ర వ్యవసాయ విధానాలను అమలు చేస్తున్నామని చెప్పారు.

# ప్రజలు స్వచ్ఛందంగా జనాభా గణన నమోదు చేసుకోవాలి: తహసీల్దార్ వేముల రాజ్ కుమార్

నెక్కొండ ప్రజాదర్బార్ ఏప్రిల్25 వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో శిక్షణ తరగతులు నిర్వహించారు. భారత జనాభా గణన-2027 లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్వీయ-గణన '(సెల్ఫ్ ఎన్యూమరేషన్) విధానంలో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని తహసీల్దార్ వేముల రాజ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలకు సౌలభ్యం కల్పించేందుకు ప్రభుత్వం స్వీయ-గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) విధానాన్ని అమల్లోకి తెచ్చిందని అన్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటి, కుటుంబ సభ్యుల వివరాలను స్వయంగా అంతర్జాలంలో నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. స్వీయ-గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) షెడ్యూల్: ఏప్రిల్ 26 నుండి మే 10, 2026 వరకు నిర్వహిస్తారని, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు నమోదు చేసుకోవచ్చునీ అన్నారు. అధికారిక వెబ్సైట్ ద్వారా సులభంగా నమోదు చేయవచ్చని, ప్రతి కుటుంబానికి 15 రోజుల గడువు ఉంటుందని అన్నారు. ఆ సమయంలోనే వివరాలు నమోదు చేయాలని సూచించారు. నమోదు పూర్తయిన తర్వాత ప్రతి కుటుంబానికి ప్రత్యేకమైన సెయిడ్ కేటాయిస్తారని, భవిష్యత్తులో వివరాలను మళ్లీ సవరించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. రాష్ట్రం, జిల్లా, గ్రామం, పట్టణం, పిన్ కోడ్ వివరాలను సరిగ్గా నమోదు చేయాలని కోరారు. దీనివల్ల గృహ స్థానం కచ్చితంగా నమోదై గణనలో ఖచ్చితత్వం పెరుగుతుందని భవిష్యత్ లో సర్వేలకు ఉపయోగపడుతుందని అన్నారు. స్వీయ-గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్)తో ప్రక్రియ వేగవంతం అవుతుందని, వివరాలు నమోదు చేయలేని వారు లేదా సాంకేతిక సహాయం కావాల్సిన వారు గణన కర్తల సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగులు 'స్వీయ-గణన'(సెల్ఫ్ ఎన్యూమరేషన్) నమోదు చేయవలసిందిగా, ప్రజలంతా



ఈ అవకాశాన్ని వినియోగించుకొని, సమయానికి వివరాలు నమోదు చేసి దేశ అభివృద్ధికి సహకరించాలని తహసీల్దార్ వేముల రాజ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో యాసం లావణ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఎఎస్సై రవి, ఎంపీఓ దయాకర్, రెవెన్యూ అధికారీ హంస నరేందర్, ఏపీవో జాకబ్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## వట్టి వేరు.. ఉపయోగాలు వేర్వేరు..

సాధారణంగా ఎండాకాలంలో ఇల్లు చల్లదనం కోసం వట్టి వేళ్లతో చేసిన చాపలు వాడుతుంటారు. కొబ్బరి నూనెలో వేసుకుని కూడా కొంతమంది ఉపయోగిస్తుంటారు. వీటిని ఆహారంలో కూడా భాగం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. ఈ వేర్లలో ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. వీటిని ఎక్కువగా ఔషధాల్లో వాడతారని వైద్యులు చెబుతున్నారు. వట్టివేరుతో షర్బత్ తయారుచేసుకుని తాగడం వల్ల ఎండాకాలం తరచూ వచ్చే కడుపు నొప్పి, మలబద్ధకం, తలనొప్పి తగ్గుతాయి. నాడీ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. మెదడుకి రక్త ప్రసరణ సాఫీగా సాగుతుంది.వట్టివేరు సారం శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. సువాసన భరితంగా ఉండడం వల్ల ఒత్తిడి కూడా దూరమవుతుంది.నిద్రలేమిని పోగొట్టి జీర్ణ సమస్యలని దూరం చేస్తుంది..తలనొప్పితో బాధపడుతుంటే ఈ వేర్లని నీటిలో నానబెట్టి ఆ నీటిని తాగొచ్చు. వేర్లని మెత్తని పేస్టులా నూరి దానిని తలపై పట్టీలా వేసుకుని కాసేపయ్యాక శుభ్రం చేసుకున్నా తలనొప్పి తగ్గిపోతుంది. వేర్లని ఓ గ్లాసులో వేసి ఓ నాలుగైదు గంటలు లేదా రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే తాగాలి. దీని వల్ల డీహైడ్రేషన్ సమస్య దూరమవుతుంది. కుండనీళు వాడేవారు ఈ వట్టివేరుని ఓ తెల్లని వస్త్రంలో మూట కట్టి ఆ నీటిలో వేయాలి. రెండు, మూడ్రోజులకి ఓసారి వట్టివేరును మార్చుకోవాలి. కుండ నీటిలో నానబెట్టిన వట్టివేర్లని పారేయకుండా దానిని మెత్తగా నూరుకొని ప్యాక్‌లా ముఖానికి వేసుకోవచ్చు. దీంతో ముఖంపై ఉన్న మచ్చలు, మొటిమలు దూరమవుతాయి.

# కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ సర్పంచ్ సామ వెంకటయ్య

వెల్దండ: ఏప్రిల్ 25( ప్రజాదర్బార్) మండల పరిధిలోని రాగాయపల్లి గ్రామ సర్పంచ్ సామ వెంకటయ్య (బిఆర్ ఎస్ పార్టీ ) శనివారం రాగాయపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లు ప్రారంభించారు.ఈ సంద ర్భంగా సర్పంచ్ వెంకటయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.సర్పంచ్ వెంకటయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు గ్రామ స్తులు పాల్గొన్నారు



## వైద్య కళాశాల హాస్టల్ పనులను

# వేగ వంతం చేయాలి:జిల్లా కలెక్టర్

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్ 25. వైద్య కళాశాల మరియు వైద్య విద్యార్థుల వసతి భవనం (హాస్టల్) పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆర్ అండ్ బి, వైద్య కళాశాల ప్రిన్సిపల్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, టీజీఎంఐడీసీ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్‌లో లేవని, చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నప్పటికీ పనులు ఆలస్యమవ్వడం సరికాదన్నారు. పనుల్లో వేగం పెంచేందుకు లేబర్ మొబిలైజేషన్‌ను పెంచాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరపు వైద్య అడ్మిషన్లు పూర్తి అయి విద్యార్థులు కళాశాలకు రానున్న నేపథ్యంలో, అప్పటికి అన్ని నిర్మాణ పనులు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా



బెడ్స్, ఫర్నిచర్ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటులో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా రాజేంద్రప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, టిజి ఎం ఎస్ ఐడిసి ఏఈ రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు ఉచిత వైద్య శిబిరం



మోత్కూర్,ప్రజాదర్బార్ ఏప్రిల్ 25: ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేనేత కార్మికులు,వారి కుటుంబ సభ్యుల కోసం మోత్కూర్‌లోని చేనేత సహకార సంఘం భవనంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్య సమస్యలు ఉన్న చేనేత కార్మికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. శిబిరంలో స్పెషలిస్ట్ వైద్యులు సేవలందించగా, సాధారణ చికిత్సకు 109 మంది,ఆర్థోపెడిక్‌కు 17 మంది, కంటి సమస్యలకు 64 మందికి వైద్యం అందించారు.మొత్తం 131 మందికి చికిత్స చేసి, 13 మందిని మెరుగైన చికిత్స కోసం భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ సుమన్ కళ్యాణ్,డాక్టర్ హేమంత్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

# సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంపీ

వెల్దండ: ఏప్రిల్ 25 (ప్రజాదర్బార్ )కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సొంత ఇంటి కల నెరవేరుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎంపీ మల్లురవి లు అన్నారు.శనివారం మండలంలో ఎంపీ ఎమ్మెల్యే పర్యటించారు.ఈ సందర్భంగా ఎంపీ ఎమ్మెల్యే మండలంలోని ఎంజి కాలనీ తండా లో సీసీ కెమెరాలు,ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. రాగాయపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనం,ఇందిరమ్మ ఇళ్ల ను ప్రారంబించారు.ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లు మాట్లాడుతూ గత బిఆర్ ఎస్ పార్టీ పాలనలో పేదవారికి ఒక ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభు త్వంలో పేదలు ఎవరు ఇబ్బందులు పడకూ డద ని సబండ వర్గాల సంక్షే మ కోసం అనేక కార్యక్ర మాలు చేపట్టి దిగ్విజ యంగా అమలు పరుస్తు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఉచిత విద్యుత్తు సన్న బియ్యం అంది స్తూ వారికి



కొండంత ధైర్యా న్ని ఇస్తున్నారాణి, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అంది స్తామని అన్నారు.ఈ కార్యక్ర మంలో పిసిబి నెంబ ర్ ఠాగూర్ బాలాజీ సింగ్ డిసిసి ఉపాధ్యక్షులు యన్నం భూపతిరెడ్డి మా ర్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్ యాదవ్ కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరికిషన్ నాయక్ తహ సిల్దార్ కార్తీక్ కుమార్ ఎంపీడీవో కృష్ణయ్య ఎంపీ ఓ లక్ష్మణ్ హౌసింగ్ ఏఈ పల్లవి సర్పంచులు మట్ట యాదమ్మ వెంక టయ్య గౌడ్ దస్లీ రాందాస్ సామ వెంకటయ్య శ్రీను నాయక్ భాగ్యమ్మ పూల్ సింగ్ గునెల శ్రీనివా స్ మమత లక్ష్మణ స్వామి శిరీష వెంకటేష్ రవీం దర్ నాయక్ అన్వర్ పాష మార్కెట్ డైరెక్టర్ కేశ మల్ల కృష్ణ చెర్క రాజశేఖర్ టక్యా నాయక్ కాడు రామ్ నాయక్ తోపాటు తదితరులు ఉన్నారు.

## ముఖ ఆధారిత హాజరును రద్దు చేయాలి : కొండమడుగు నర్సింహ్మా

యాదాద్రి(బీబీనగర్) ప్రజాదర్బార్ ఏప్రిల్ 25 : నిప్పులు చెరిగే ఎండలో చెమటోడుస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించడంలో పాలకులు, అధికారులు గోరంగా విఫలమయ్యారని తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా విమర్శించారు. పని ప్రదేశంలో ముఖ ఆధారిత ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ ద్వారా రోజుకు రెండుసార్లు ఫోటో తీయడం వల్ల సాంకేతిక సమస్యలతో కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వెంటనే ముఖ ఆధారిత హాజరును రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బీబీనగర్ ఎంపీడీవో కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండే ఉపాధి హామీని ఎత్తివేయడానికి అనేక కుట్రలు చేస్తూ కొత్త కొత్త జీవోలు తెస్తూ సకాలంలో అందకపోవడం, నెలల తరబడి బకాయిలు పేరకపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మరోపక్క కఠినమైన వాతావరణం పరిస్థితులలో ప్రధానంగా ఎండలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం కూడా దక్కడం లేదని విమర్శించారు. మోడీ ప్రభుత్వం యాంత్రికరణ విధానాన్ని పెంచడం యంత్రాలకు పనులు కల్పించడం వల్ల ఉపాధి కూలీలకు పని కల్పించకుండా పథకాన్ని నీరుగారుస్తున్నారని తెలిపారు.

# సిరికొండ మండలానికి బదిలీపై వచ్చిన నూతన ఎస్సై...

ప్రజా దర్బార్,సిరికొండ 25:సాధారణ బదిలీలలో భాగంగా సిరికొండ మండలానికి బదిలీపై వచ్చిన నూతన ఎస్సైని మండల కాంగ్రెస్ నాయకులు సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.అంతకు ముందు గాదిగూడ మండలం ఎస్సైగా పనిచేసిన ప్రణయ్ కుమార్ సిరికొండ మండలానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగానూతన ఎస్సై ప్రణయ్ కుమార్ ను సిరికొండ పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి స్వీట్ అందించి,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా విధులు నిర్వహించేందుకు ప్రజలందరి సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఎలాంటి తారతమేర లేకుండా విధులు నిర్వహిస్తూ అందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు. ఇందులో




సర్పంచుల సంఘం అధ్యక్షులు బొడ్డు దత్తాత్రి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇమామ్, అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ ఇమామ్, సిరికొండ మైనార్టీ చైర్మన్ రంజాన్, సిరికొండ ఉపసర్పంచ్ రాజు, సుంకిడి సర్పంచ్ గణపతి, రాంపూర్ సర్పంచ్ ప్రవీణ్, సోంపల్లి సర్పంచ్ లక్ష్మీకాంత్, జెల్లా భూమన్న, గజానంద్, రామారావు, సంజీవ్, ఎల్లయ్య, పతి రవి, సిరికొండ గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కొరకు వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పార్లమెంటు సభ్యులు మల్లురవి. కల్వకుర్తి శాసనసభ్యులు కేఎన్ఆర్

ఆమనగల్ ప్రతినిధి ఏప్రిల్ 25 ప్రజా దర్బార్ :ఆమనగల్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రం ఆమనగల్ వారి ఆధ్వర్యంలో కేంద్రాన్ని పార్లమెంటు సభ్యులు మల్లురవి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజా పరిపాలన రైతుల సంక్షేమం కొరకు అనేక పథకాలు ఏర్పాటు చేయడం జరిగినదని గత సంవత్సరం నుండి రైతులకు బోనస్ క్వింటాలుకు 500 రూపాయలు ప్రతి రైతుకు ఇవ్వడం జరుగుతుందని వారు ఉన్నారు కార్యక్రమంలో క్వింటాలు వరికి 2389 రూపాయలు ఎవరికి సాధారణ వడ్లకు 2369 రూపాయలు చెల్లించడం జరుగుతుందని కోపరేటివ్ చైర్మన్ గంప వెంకటేష్ తెలిపారు మట్టి రాళ్లు లేకుండా నాణ్యత మైనటువంటి వడ్లను తేమ లేకుండా తీసుకొని వచ్చి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం ఇచ్చే పథకాలు సద్వినం చేసుకోవాలని వారు అన్నారు కార్యక్రమంలో కార్పొరేట్ చైర్మన్ గంప వెంకటేష్ కాలుష్య



చైర్మన్ బాలాజీ మార్కెట్ చైర్మన్ యాట గీత మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్ టిపిసిసి సభ్యులు ఐల శ్రీనివాస్ గౌడ్ డిసిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జగన్ డోకోరు ప్రభాకర్ రెడ్డి యువ నాయకులు బాబా వెంకట్ రెడ్డి విజయ్ అజీమ్ మార్కెట్ డైరెక్టర్ శ్రీశైలం మల్లేష్ నాయక్ జంగారెడ్డిపల్లి ఖాదర్ మార్కెట్ సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య కార్యకర్తలు మార్కెట్ సిబ్బంది కోఆపరేటివ్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు

# హేమాచల క్షేత్రంలో భక్తుల తాకిడి - సుమారు 8,000 మంది భక్తులు దైవ దర్శనం

మంగపేట. ఏప్రిల్ 25 (ప్రజాదర్బార్): ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు హేమాచల కొండలపై వెలసి ఉన్న ఆదిలక్ష్మి చెంచు లక్ష్మీ సమేత లక్ష్మీ నరసింహ స్వామిని శనివారం సుమారు 8,000 మంది భక్తులు దైవదర్శనం చేసుకున్నారు. మండుతున్న ఎండలను లెక్కచేయకుండా తరలివచ్చిన భక్తులు పవిత్రమైన చింతామణి జల ధారల వద్ద పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ జలాంజనేయ స్వామిని, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామిని, శ్రీ వేణుగోపాలస్వామిని, శ్రీ రమా సత్యనారాయణ స్వామి నీ పోటీపడి దర్శనం చేసుకున్నారు. తదనంతరం కొండపై కొలువై ఉన్న స్వయంభు పుట్టు స్వామిగా విరాజిల్లుతున్న లక్ష్మీ నరసింహ స్వామిని ఆయనకు ఇరువైపులా వెలిసి ఉన్న ఆదిలక్ష్మి చెంచులక్ష్మి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు ముక్క మల్ల రాజశేఖర్ శర్మ, రిటైర్డ్ ప్రధాన అర్చకుడు కైంకర్యం రాఘవచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు ఈశ్వర్ చంద్ శర్మ,





పవనకుమారాచార్యులు, అని పెద్ది మురళి కృష్ణ శర్మ, వెంకటనారాయణ శర్మ, రాజీవ్ నాగశర్మ స్వామి వారి మూల విరాట్ కు తీలా తైలాభిషేకాలు చేసి నూతన వస్త్రాలు గజమాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దైవదర్శనం గావించారు. ఆలయ విశిష్టత స్వామి వారి చరిత్ర వివరించి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనం గావించారు. శనివారం సాయంత్రం బి ఆర్ ఎస్ జిల్లా నాయకుడు దొడ్డిపల్లి రఘుపతి ఆధ్వర్యంలో నాయకులు దైవ దర్శనం చేసుకున్నారు. భక్తులు ఎండ వేడిమి లెక్కచేయకుండా తరలి రావడంతో అర్చక ఉద్యోగులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలియచేసినజగన్నాధపురం, నరసింహపురం గ్రామ ప్రజలు.

ప్రజా దర్బార్ చింతకాని ఏప్రిల్ 25...(ప్రతినిధి) జగన్నాధపురం గ్రామంలోని బీసీ కాలనీ,వైఎస్ఆర్ విగ్రహం వద్ద నుండి నర్సిపురం రైల్వే అండర్ బ్రిడ్జి వరకు సుమారు రూ.2 కోట్లు 50 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఎస్టిమేషన్ సిద్ధం చేస్తున్నారు. ఇది గ్రామ అభివృద్ధికి మరో కీలక అడుగు.రైతులు తమ పొలాలకు వెళ్లడానికి, వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించడానికి పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో రైతుల సౌకర్యార్థం నిర్మించ తలపెట్టిన నూతన రోడ్డు పనులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు వర్షాకాలంలో బురదమయంగా మారుతున్న దారి వల్ల , ట్రాక్టర్లు వెళ్లడం కష్టతరమవుతోందని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.అధికారులు ఈ దారి పొడవునా పర్యటించి, రోడ్డు వెడల్పు మరియు కల్వర్టులు ఎక్కడ అవసరమో మ్యాపింగ్ చేశారు. ప్రత్యేక నిధులతో నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.పరిశీలన అనంతరం అధికారులు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. పొలాలకు వెళ్లే దారిని త్వరగా పూర్తి చేసి, రైతులకు రవాణా ఇబ్బందులు లేకుండా చేస్తాం. ఈ పరిశీలన నివేదికను ఉన్నతాధికారులకు పంపి, వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చూస్తాం అనితెలిపారు.కార్యక్రమంలోఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నన్నక శ్రీనివాసరావు, రైతులు తోటకూరి అప్పారావు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, జగన్నాధపురం గ్రామ సర్పంచ్ తాళ్ళూరి స్వప్న రమేష్, నరసింహపురం గ్రామ సర్పంచ్ లోయ ఉపేందర్,వార్డ్ సభ్యులు తోటకూర హరీష్, గమిడి శ్రీను,రైతులు బండి సైదేశ్వరావు,బండారుపల్లి మురళి, తోటకూరి



సైదేశ్వరావు ,తన్నీరు పుల్లారావు, దొడ్డ అచ్చయ్య, మాజీ వార్డ్ సభ్యులు లంజపల్లి శ్రీను,. కర్రీ వెంకటేశ్వర్లు, అలవాల వెంకటేశ్వర్లు, అలవాల నాగేశ్వరరావు,గమిడి ప్రసాద్, గ్రామ పెద్దలు మరియు రైతులు, తదితరులు. పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం....



మెదక్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25:( ప్రజా దర్బార్ ) పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకే “ఇందిరమ్మ ఇండ్ల పథకం”తీసుకు వచ్చినట్లు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శనివారం నాడు మెదక్ జిల్లానిజాంపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. లబ్ధిదారులు కంది పద్మ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లాలో సమర్థవంతంగా అమలవుతుందని నిరుపేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తోందని అన్నారు. ఇందిరమ్మ గృహాలు నిరుపేదల స్వప్నాలని, ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి కోసం కలలు కంటున్న వారికి ఈ పథకం ద్వారా ఆ కల నెరవేరుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాజిరెడ్డి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల నిఘా దొంగల పరార్

చిట్యాల ఏప్రిల్ 25 (ప్రజాదర్బార్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏటీఎంలో బారీ మొత్తంలో చోరీ చేసిన అంతరాష్ట్ర దొంగలు జాతీయ రహదారి మీదుగా హైదరాబాద్ వైపు AP 40 FL 0512 నెంబర్ గల కారులో వెళ్తున్నారనే నిఘా పోలీసుల సమాచారంలో చిట్యాల రహదారి 65 పై ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ సమీపంలో తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులను గమనించిన నిందితులు వాహనాన్ని అపసవ్యధిశలో వెళ్లి వేణుగోపాల స్వామి వెంచర్ వైపు వెళ్తుండగా పోలీసులు వెంబడించడంతో గమనించిన దొంగలు వెంచర్ లోని ఓ రూం వద్ద చెట్ల చాటుగా కారును నిలిపివేసి, అందులోని నగదుతో పారిపోయారు.? ఘటన స్థలానికి క్లోస్టమ్ చేరుకొని ఆధారాలను సేకరించడం జరిగింది.ఇదిలా ఉండగా కారులో నలుగురు నిందితులు ఉండగా ఇద్దరు వ్యక్తులు నగదుతో వెంచర్ కాంపౌండ్ దూకి పారిపోయినట్లు,మరో ఇద్దరు నడుచుకుంటూ కాలనీ వైపు వెళ్లినట్లు సమాచారం.పూర్తి విచారణ చేసి కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ రవికుమార్ తెలిపారు.



# 2030 నాటికి మలేరియాను పూర్తిగా నిర్మూలించాలని లక్ష్యంతో చరణ

## - ఆ లక్ష్యంతోనే ఏప్రిల్ 25 ను ప్రపంచం మలేరియా దినోత్సవం గా నిర్వహిస్తున్నాం- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ -మలేరియా ప్రతిజ్ఞ చేయించి, ర్యాలీని ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి




(ప్రజాదర్బార్/ మహబూబునగర్) 2030 సంవత్సరం నాటికి మలేరియాను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25 ను ప్రపంచ మలేరియా దినోత్సవం గా జరుపుకుంటున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ తెలిపారు. అంతకుముందు ఆయన నగరంలోని కుమ్మరి వాడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ప్రజల చేత మలేరియా ప్రతిజ్ఞ చేయించి, ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియాను 2030 సంవత్సరం నాటికి పూర్తిగా నిర్మించాలని లక్ష్యంతో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మలేరియా వ్యాధి దోమల ద్వారా వ్యాపిస్తుందని, ప్రజలు ఉత్తమ పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమల పెరుగుదలను అరికట్టడం, దోమ కాటును నివారించడం ద్వారా మలేరియా వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించి, జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. ప్రజలందరూ అవగాహనతో ముందుకు వచ్చి మలేరియా నిర్మూలనలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్లు హనుమంతు, నాగరాజు శెట్టి, ఏ నాగరాజు, ఎంపీ ఓ లు అశోక రాజు, సుభాష్ చంద్రబోస్, శ్రీనివాసులు, రమణ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన

గద్వాల ఏప్రిల్ 25 ప్రజాదర్బార్: బాల్యవివాహాల నిర్మూలన లక్ష్యంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గద్వాల మండల పరిధిలోని గుంటిపల్లి గ్రామ పంచాయతీ ప్రాంగణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో సమాజంలో బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, చట్టపరమైన నిబంధనలు, పిల్లల హక్కుల పరిరక్షణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. రాజేందర్ మాట్లాడుతూ, బాల్యవివాహాలు పిల్లల భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక సమస్య అని పేర్కొన్నారు. చిన్న వయసులో వివాహం జరగడం వల్ల పిల్లల విద్య మధ్యలోనే ఆగిపోవడం, ముఖ్యంగా బాలికల ఆరోగ్యం మరియు మానసిక స్థితిపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. బాల్యం అనేది చదువు, ఎదుగుదల, వ్యక్తిత్వ వికాసానికి కీలక దశ అని, ఆ దశలో వివాహ బంధంలోకి నెట్టడం వారి హక్కుల ఉల్లంఘనతో సమానమని తెలిపారు. అలాగే భారతదేశంలో అమల్లో ఉన్న బాల్యవివాహాల నిరోధక చట్టాల గురించి అవగాహన కల్పిస్తూ, అబ్బాయికి కనీస వివాహ వయస్సు 21 సంవత్సరాలు, అమ్మాయికి 18 సంవత్సరాలు అని గుర్తుచేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. బాల్యవివాహాలను అరికట్టడంలో సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, పిల్లల విద్యను ప్రోత్సహించడం ద్వారా మాత్రమే ఈ సమస్యను పూర్తిగా నిర్మూలించవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ శ్రీనివాసులు, లక్ష్మన్న స్వామి, సర్పంచ్ శివకుమార్, పంచాయతీ సెక్రెటరీ శశికళ, మరియు అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన మల్లేపల్లి వాసి బండ శ్రీహరి



రాజాపూర్, ఏప్రిల్ 25(ప్రజాదర్బార్): రాజాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన బండ శ్రీహరి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. కాగా శ్రీహరి వనపర్తి డిఫెన్స్ అకాడమీలో విద్యను అభ్యసిస్తున్నాడు. ఇందులో భాగంగా జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలలో మల్లేపల్లి గ్రామానికి చెందిన బండ శ్రీహరి ఎంపిక అయ్యాడు. జాతీయస్థాయి పోటీలకు తమ గ్రామానికి చెందిన యువకుడు ఎంపిక కావడం పట్ల మల్లేపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ బండ శ్రీహరిని అభినందించారు. మారుమూల గ్రామం నుండి జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడం కష్టతరమైన విషయం. అయినప్పటికీ కష్టపడి జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడం పట్ల బండ శ్రీహరి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కేదార్ నాథ్ లో జరిగే ఆటలలో చక్కగా రాణించాలని గ్రామ యువకులు శ్రీహరిని ఉత్సాహపరిచారు.

## కోపాన్ని అదుపులో పెట్టుకోవాలి !

కోపాన్ని మనసు నుంచి తొలగించుకొనేందుకు మనిషికి నిరంతర సాధన చేయాలి. అలా చేస్తే శరీరం అదుపులోకి వస్తుంది. కోపం జయిస్తే ఇంద్రియాలను జయించవచ్చు. వసిష్ఠుడి మీద కోపంతో విశ్వామిత్రుడు ఘోర తపస్సు చేశాడు. పరమశివుడు ప్రత్యక్షం కాగా ధనుర్వేద రహస్యాలను బోధించమని కోరతాడు. శివుడు అంగీకరించి అన్ని అస్త్ర విద్యలను సిద్ధింప జేస్తాడు. ఆ అస్త్రాలను వసిష్ఠుడిపై ప్రయోగించగా ఆయన తన తపశ్శక్తితో వాటిని నిలువరిస్తాడు. క్షత్రియుడిగా ఉండి బ్రహ్మర్షిని జయించడం కష్టమని విశ్వామిత్రుడు తెలుసుకుంటాడు. బ్రహ్మర్షిగా మారడానికి దీర్ఘకాలం తపోదీక్ష వహిస్తాడు. బ్రహ్మ ప్రత్యక్షమై బ్రహ్మర్షిత్వాన్ని పొందావని చెప్పినా అతడిలో పూర్తిగా సంతోషం కలగదు. వసిష్ఠుడితో 'బ్రహ్మర్షీ!' అని పిలిపించుకోవాలని ఉందన్న కోరికను తెలియజేస్తాడు. వసిష్ఠుడు అలాగేనని పలుకుతాడు. అయితే ఆయన పూర్తిగా క్రోధాన్ని విడిచిపెట్టాడో లేదో తెలుసుకోవాలనే ఉద్దేశంతో విశ్వామిత్రుడు తనవద్దకు వస్తేనే బ్రహ్మర్షీ అని పిలుస్తానని చెబుతాడు. విశ్వామిత్రు డు వసిష్ఠుడి వద్దకు వెళ్లగా ఎందుకు వచ్చావంటూ ప్రశ్నించి దూరంగా పొమ్మంటాడు. ఆయన వెళ్లబోతుండగా మరలా రమ్మంటా డు.ఇలా పదేపదే చేసినా

## ఉప్పల్ స్టేడియంలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం




(ప్రజాదర్బార్/ఉప్పల్): ఉప్పల్ స్టేడియం మైదానంలో శనివారం వేసవి శిక్షణ శిబిరం 2026 కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్నీ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి ఐఏఎస్, మల్కాజ్ గిరి జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ఐఏఎస్, మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ జోనల్ డిప్యూటీ కమిషనర్ ఏ శైలజ, ఉప్పల్ జోన్ ఇన్చార్జి క్రీడల ఇన్స్ట్రక్టర్ బి ఎం విగ్నేష్ యాదవ్, పెద్ద ఎత్తున విద్యార్థులు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ టి వినాయక కృష్ణారెడ్డి మాట్లాడుతూ 2026 సంవత్సరానికి వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణ శిబిరంలో పాల్గొని విద్యార్థులు తమ నైపుణ్యం, ఆరోగ్యం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు.

## పట్టపగలే అక్రమ ఇసుక రవాణ..!

గద్వాల ఏప్రిల్ 25 ప్రజాదర్బార్: ఆంధ్రా నుంచి తెలంగాణకు ఇసుక అక్రమ రవాణా జోరుగా కొనసాగుతున్నది. నిబంధనలకు నీళ్లొదిలి అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుక రవాణా చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లా నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా గద్వాల జిల్లాకు టిప్పర్ ల ద్వారా అక్రమ ఇసుక రవాణ చేస్తున్నారు. దీంతో కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ప్రతి రోజు గద్వాలకు పదుల సంఖ్యలో టిప్పర్ ల ద్వారా ఇసుక తరలిస్తున్న జిల్లా మైనింగ్, పోలీస్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి రోజు రాత్రి 9గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు అక్రమ ఇసుక రవాణ జరుగుతుంది. అక్రమ ఇసుక రవాణపైఅధికారులకు సమాచారం అందించినా స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్లపై బాజాప్తా ఇసుక వాహనాలు వెళ్తున్నా పోలీస్ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఇదంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి



## చెరువుల సుందరీకరణ చేయాలి, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలి :ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

(ప్రజాదర్బార్/ఉప్పల్)చెరువుల సుందరీ కరణ చేయాలి, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించా లంటే చెరువులని అభివృద్ధి పరచాలి అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిన్న చెరువు సుందరీ కరణ పనుల మంజూరు కోసం మరోసారి ఆయన హైడ్రా కమిషనర్ రంగనాథను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుల వద్ద ప్రజలు సాయంకాలంతో సెలవు రోజులలో వచ్చి గడిపేందుకు అవసరమైన వక్తులు కల్పించాలని పురుగుల వద్ద కట్ట విస్తరణ, పచ్చదనం, లైటింగ్, ప్రజలు కూర్చునేందుకు బెంచీలు, పూల మొక్కలు ఏర్పాటు చేసి అంత పచ్చగా ఉండే విధంగా సుందరీకరణ పనులు చేపట్టాలని హైడ్రా కమిషనర్ ను కోరారు. రామంతపూర్ డివిజన్ ఇందిరానగర్ చిన్న చెరువు సుందరీకరణపరుల మంజూరు కోసం




ఎమ్మెల్యే హైడ్రా కమిషనర్ ను కలిసి వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈ విషయంలో సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరగా పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి: గ్రామ సర్పంచ్ మాసం పల్లి రాజు

రాయపోల్ ఏప్రిల్ 25 (ప్రజాదర్బార్): గ్రామంలో సీసీ రోడ్లు మరియు అండర్ డ్రైనేజ్ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ మాసం పల్లి రాజు ఆధ్వర్యంలో శనివారం జిల్లా దిశా కమిటీ మెంబర్ భాగన్నగారి రవీందర్ రెడ్డి, సర్పంచ్ మాసంపల్లి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సహకారంతో ఎంపీ నిధులు 12 లక్షలు, ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఐదు లక్షలు నిధుల వ్యాయంతో రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు గత కొన్ని రోజుల నుండి మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డు చిన్నదిగా ఉండటంతో గ్రామస్తుల సహకారంతో రోడ్డు వెడల్పు చేశారు గతంలో ఇరుకైన రహదారి ఉండడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఉండేది అయితే ఎట్టకేలకు గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఈ పనులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో రవాణా సౌకర్యం మెరుగుపడడంతో పాటు అండర్



డ్రైనేజ్ వ్యవస్థ వల్ల వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తగ్గుతాయని చెప్పారు. గ్రామ ప్రజలు ఈ అభివృద్ధి పనులపై హర్షం వ్యక్తం చేస్తూ, పనులు నాణ్యతగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఎంపీ ఓ శివకుమార్ ఉపసర్పంచ్ కుమ్మరి రాజు వార్డు సభ్యులు నర్సింలు గౌరీ గారి పరశురాములు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు గారి కృష్ణారెడ్డి సత్తు గారి యాదవ రెడ్డి బిజెపి గ్రామ ఇన్చార్జ్ అందిపూర్ రాజు గౌడ్ ,సుఖేందర్ రెడ్డి, గ్రామ నాయకులు బాల్రెడ్డి ,చక్రపాణి లింగారెడ్డి దశమంత రెడ్డి నరసింహారెడ్డి గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు,వరకట్నంపై కఠిన చర్యలు అవసరం -జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సదస్సులో న్యాయమూర్తుల సూచనలు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్,ఏప్రిల్ 25: బాల్య వివాహాలు,వరకట్న నిషేధం,పోక్సో చట్టంపై కఠిన అమలు అవసరమని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో న్యాయమూర్తులు సూచించారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు ఆదేశాల మేరకు మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి.ముక్తిదా కోర్టు ఆవరణలో జరిగిన ఈ సదస్సులో మాట్లాడుతూ...వరకట్న దురాచారాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని వర్గాలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,ఫీల్డ్ స్థాయిలో శిక్షణ ఇవ్వాలని సూచించారు.బాల్య వివాహాల నివారణకు విద్య,వైద్య,పోలీస్,సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.పోక్సో కేసులలో బాధితులకు రక్షణ,పునరావాసం,నష్ట పరిహారం త్వరితగతిన అందించాలని పేర్కొన్నారు.అనంతరం సీనియర్ సివిల్




జడ్జి యం.ఉషశ్రీ,జువైనల్ జస్టిస్ బోర్డు న్యాయమూర్తి జి.స్వాతి మాట్లాడుతూ మహిళలు,పిల్లలపై జరిగే హింసను ధైర్యంగా ఎదుర్కోవాలని,చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి చైర్మన్ జయశ్రీ,సభ్యులు రుద్రమదేవి,శివరాజు,మల్లేష్, డీఎస్పీలు రవీందర్,శ్రీనివాస్ నాయుడు,పి.మధుసూదన్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి నరసింహా రావు,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.కేశవ రెడ్డి,జిల్లా బాలల సంక్షేమ అధికారిని అనంత లక్ష్మి,సఖి కేంద్రం సెంట్రల్ అడ్మిన్ వినీల,సార్ప్ ఎన్జీఓ డా.ప్రమీల,భువనగిరి సిడిపిఓ శైలజ,మహిళా సాధికారత శాఖ జిల్లా సమన్వయకర్త హర్ష,పోలీసు, సంక్షేమ,బాలల సంరక్షణ,న్యాయ సేవల శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బెంగళూరు లో ఆదిత్య కాంప్లెక్స్ ను ప్రారంభించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్

## ఆదిత్య కాంప్లెక్స్ ప్రారంభం ద్వారా దక్షిణాదిలో పెరుగనున్న మెట్రో నగరాల కనెక్టివిటీ

(ప్రజాదర్బార్ /బెంగళూరు) కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం బెంగళూరులోని బిఈఎంఎల్ “ఆదిత్య”కాంప్లెక్స్ ను ప్రారంభించారు. బెంగళూరులోని తిప్పసంద్ర క్యాంపస్ కు చేరుకొని ఆయన ఆదిత్య కాంప్లెక్స్ ను ప్రారంభించారు. ఈ కాంప్లెక్స్ లో ప్రపంచంలోనే అత్యధిక నాణ్యత కలిగిన, హై స్పీడ్ రైళ్లను తయారు చేస్తారు. బెంగళూరులో ప్రారంభించిన రైలు తయారీ కర్మాగారం అయిన,ఈ ఆదిత్య కాంప్లెక్స్ ప్రపంచ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో రైళ్లను తయారు చేయడం జరుగుతుంది. బెంగళూరులో హై స్పీడ్ రైలు ఉత్పత్తి కేంద్రం ప్రారంభించడంతో దక్షిణ భారతదేశంలో ఇది హిందీ జనసేన కు మైలురాయి గా చెప్పవచ్చు. కొత్తగా ప్రారంభించిన ఆదిత్య కాంప్లెక్స్ బి 28 కోచ్ లను అభివృద్ధి చేయడానికి ఉపయోగపడుతుంది. దేశంలోని ప్రధాన నగరాలను కలుపుతూ వెళ్లే హై స్పీడ్ రైళ్ల ఉత్పత్తి ద్వారా మన దేశం మరో అడుగు ముందుకు పడింది. బెంగళూరు నుంచి కేవలం 73 నిమిషాలలో చెన్నైకి చేరుకునే విధంగా హై స్పీడ్ రైళ్లను ఉత్పత్తి చేయనున్నారు. అంతేకాకుండా బెంగళూరు నుంచి ముంబై ముంబైకి, ముంబై నుంచి బెంగళూరుకు కొత్త హై స్పీడ్ రైలు నేర్పాలని కేంద్రం నిర్ణయించినట్లు రైల్వే మంత్రి తెలిపారు. మరో కొత్త మెయిల్ ఎక్స్ప్రెస్ ఎల్ హెచ్ బి కోచ్ లు కలిగిన ఈ వందే భారత్ స్లీపర్ ఎక్స్ ప్రెస్ రైలు హుబ్లీ మీదుగా ముంబై వెళ్తుంది. అలాగే ముంబై నుంచి హుబ్లీ మీదుగా బెంగళూరు వెళ్తుంది. గౌరీ కొన్ని రోజులలో మంగళూరు బెంగళూరు మధ్య మరో వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలును నడిపేందుకు చర్యలు చేపట్టినప్పుడు రైల్వే మంత్రి తెలిపారు. దీంతో ఆ రెండు నగరాల మధ్య కనెక్టివిటీ పెరగడంతోపాటు ఆ రెండు నగరాల కు చుట్టుపక్కల ఉన్న పట్టణాలు ప్రాంతాలకు ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఆయా ప్రాంతాలలో విద్యా వైద్యం వ్యాపార అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని రైల్వే మంత్రి పేర్కొన్నారు. మడగావ్ మరియు కర్ణాటకలోని ఇతర పెద్ద నగరాలను కలుపుతూ మరికొన్ని రైళ్లను నడిపేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ విషయంలో సాంకేతిక ఇబ్బందులన్నీ పరిష్కరించామని, మిగతా పనులు తొందరగానే ముగించి కొత్త ట్రైలర్ నడిపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.




హాసన్– మంగళూరు సెక్షన్ లో లైన్లో విద్యుదీకరణ పనులు పూర్తి అయ్యాయని రైల్వే మంత్రి పేర్కొన్నారు. దీంతో ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని కొత్త రైళ్లు నడిపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రైల్వే మంత్రి తెలిపారు. హాసన్– మంగళూరు సెక్షన్ లో ప్రయా ణికుల భద్రత కోసం ఆటోమేటెడ్ ఎమర్జెన్సీ బ్రేకింగ్ సిస్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు. తిప్పసంద్ర లోని ఇంజనీరింగ్ విభాగం నైపుణ్యత, వారి పనితీరు, నిబద్ధత కొనియాడదైందని రైల్వే మంత్రి ప్రశంసించారు. దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఇంధనం వాడకాన్ని పూర్తిగా తగ్గించి, కేవలం విద్యుత్తు ద్వారానే రైళ్లను నడిపేందుకు రైల్వే శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని రైల్వే మంత్రి పునరుద్ఘాటించారు. ప్రయాణికుల భద్రత, వారి సౌకర్యమే భారత రైల్వేల ప్రధాన కర్తవ్యం అని రైల్వే మంత్రి తెలిపారు.

# ఇందిరమ్మ హౌసింగ్ ఆఫీసును ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా మల్లు రవి




ఆమనగల్ ప్రతినిధి ఏప్రిల్ 25 ప్రజా దర్బార్ప్రజా పాలనలో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టించడం కాంగ్రెస్ పార్టీ దేయమని గత 50 సంవత్సరాల నుండి బీదవారికి ఇండ్లు లేని వారికి ఇల్లు నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని ఎంపీ మల్లు రవి రవి అన్నారు ఆమనగల్ మండలంలో హౌసింగ్ కార్యాలయాన్ని ప్రారంభించారు రెండో విడత ఇందిరమ్మ మే నెలలో రెండో రోజు మంజూరు చేయడం రేవంత్ రెడ్డి పరిపాలనలో ప్రజా పాలన ప్రజలకు పరిపాలన చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు కల్వకుర్తి నియోజకవర్గం లో 3500 మంజూరు చేయడం జరిగినదని రెండు వేలకు పైగా పూర్తిచేసుకుని వేయికి పైగా ఇందిరమ్మ ఇండ్లలో జీవనం కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి అన్నారు ఆమనగల్ పట్టణానికి 200 ఇండ్లు మంజూరు చేయడం జరిగినదని 80% ఇండ్లు పూర్తి అయినవని పూర్తికాగానే ఇందిరమ్మఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు పూర్తి చేయని వారు ఎవరైనా ఉంటే త్వరగా పూర్తిచేయాలని దేని పక్షులు రద్దు చేసి కొత్తవారికి నిరుపేదలకు ఇవ్వడం జరుగుతుందని ఆయన సభావుకంగా తెలియజేశారు



కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కుసుమ మాధురి హౌసింగ్ పీడీ చె ప్ల నాయక్ దీప్తి ఈ శైలజ ఏఈ శాలిని విజయవంతం చేయడం జరిగినది శంకర కొండలు ప్రారంభించడం జరిగినదని సర్పంచ్ మంగ్లీ రాములు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగినది వారు తెలిపారు ఇది వాళ్ళు లబ్ధిదారులు నేనావాతు విజయ వైఫ్ ఆఫ్ భాలు ఇల్లు నాయకులు ప్రారంభించారుక్రమంలో కార్పొరేట్ చైర్మన్ గంప వెంకటేష్ కాలుష్య చైర్మన్ బాలాజీ మార్కెట్ చైర్మన్ యాట గీత మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్ టిపిసిసి సభ్యులు ఐల శ్రీనివాస్ గౌడ్ డిసిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జగన్ డోకోరు ప్రభాకర్ రెడ్డి యువ నాయకులు బాబా వెంకట్ రెడ్డి విజయ్ అజీమ్ మార్కెట్ డైరెక్టర్ శ్రీశైలం మల్లేష్ నాయక్ జంగారెడ్డిపల్లి ఖాదర్ మార్కెట్ సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య కార్యకర్తలు మార్కెట్ సిబ్బంది కోఆపరేటివ్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎన్హెచ్ అధికారులను అడ్డుకున్న రైతులు

ముత్తారం,ఏప్రిల్ 25(ప్రజాదర్బార్)ముత్తారం మండల పరిధిలోని పోతారం గ్రామంలో జాతీయ రహదారి (ఎన్హెచ్) పనులు చేపట్టేందుకు వచ్చిన అధికారులను రైతులు అడ్డుకున్న సంఘటన ఉద్రిక్తతకు దారితీసింది.గత మూడు సంవత్సరాలుగా భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం కోసం కార్యాలయాల,అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఎలాంటి పరిష్కారం లభించలేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శనివారం రోజు ఎన్హెచ్ అధికారులు యంత్రాలు, వాహనాలతో పనులు ప్రారంభించేందుకు అక్కడికి చేరుకోగా రైతులు వారిని నిలదీశారు.”మాకు నష్టపరిహారం ఇవ్వకుండా పనులు ఎలా ప్రారంభిస్తారు?”అంటూ రైతులు అధికారులపై ధ్వజమెత్తారు.పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు.నష్టపరిహారం ఇవ్వకుండా పనులు ప్రారంభించేందుకు రావడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొనగా,అధికారులు పరిస్థితిని సమీక్షించి తిరిగి వెళ్లినట్లు సమాచారం.రైతుల సమస్యల కోసం అధికారులు ఇప్పటికైనా జోక్యం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# తొర్రూరు భారత్ గ్యాస్ ఏజెన్సీ లో ఓటీపీ ల గోల్ మాల్...!!?

## వినియోగదారుడు బుక్ చేస్తే ఓటిపి పేరుతో మరొకరికి సిలిండర్.:

**-బుక్ చేసిన వారికి ఇవ్వకుండా ఆల్టర్నేట్ సెల్ నెంబర్ ఓటిపి తో బ్లాక్ దందా చేస్తున్న తొర్రూరు ఏజెన్సీ.:- నిజమైన పేద లబ్ది దారులకు ద్రాక్షలా భారత్ గ్యాస్ సిలిండర్. - తొర్రూరు భారత్ గ్యాస్ ఏజెన్సీ వారు హోటళ్లకు బ్లాక్ లో అమ్ముకంటున్నారని పేదల ఆవేదన ఆరోపణ. - ఇద్దరు సిస్టం ఆపరేటర్లు నోటికి వచ్చినట్లు బూతులతో వినియోగదారులపై విరుచుకుపడుతున్న వైనం. - వినియోగదారులకు గ్యాస్ కార్యాలయంలో త్రాగునీరు కూడా పెట్టని వైనం. -గ్యాస్ సిలిండర్ రేటు 984... వినియోగదారుని దగ్గర 1050 నుండి 1100 వసూలు.**







మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (కొమ్మనబోయిన యాకయ్య) ఏప్రిల్ 25 (ప్రజాదర్బార్): మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండల కేంద్రం లోని భారత్ గ్యాస్ ఏజెన్సీ లో ఓటీపీ ల మాయాజాలంతో బ్లాక్ లో సిలిండర్లను అమ్ముకుంటున్నారని నీరుపేద భారత్ గ్యాస్ లబ్ధి దారులకు ఇవ్వడం లేదని డబ్బులున్న వారికే (హోటళ్ళు) గ్యాస్ సిలిండర్లు అందుతున్నాయని భారత్ గ్యాస్ వినియోగ దారులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపిస్తున్నారు. వివరాలలోకి వెళితే గ్యాస్ బుక్ చేసిన వ్యక్తికి గ్యాస్ పంపిణీ చేయకుండా... ఆల్టర్ నేట్ ఓటీపీల మాయా జాలంతో అమ్ము కుంటున్నట్లు తేటతెల్లం అవుతుంది. తొర్రూరు లోని హోటళ్ల ను చూస్తే కమర్షియల్ సిలిండర్లు వాడాల్సిన తరుణంలో హోటళ్లలో ఇట్లో వాడే సిలిండర్లను చూస్తే నిజంగానే తొర్రూరు భారత్ గ్యాస్ ఏజెన్సీ బ్లాక్ వ్యాపారం చేస్తున్నారనే రుజువు అవుతుంది. ఈ వేసవి కాలంలో గ్యాస్ కోసం వచ్చే వినియోగదారులకు తొర్రూరు భారత్ గ్యాస్ ఏజెన్సీలో కనీసం త్రాగునీరు కూడా ఏర్పాటు చేయకుండా వినియోగదారులను ఇబ్బందులకు గురి చేయడం తొర్రూరు భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల నిర్లక్ష్యం కళ్ళకు కట్టినట్టుగా కనబడుతుంది.

భారత్ గ్యాస్ కార్యాలయంలో వినియోగదారులకు త్రాగునీరు కూడా పెట్టని వైనం. యశ్వంత్.


వినియోగదారుడు
యశ్వంత్

తొర్రూరు పట్టణ కేంద్రంలోని భారత్ గ్యాస్ గోదాంలో వచ్చే భారత్ గ్యాస్ వినియోగదారుల కోసం కనీసం త్రాగడానికి కూడా త్రాగునీరు పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని భారత్ గ్యాస్ వినియోగదారుడు యశ్వంత్ ఆరోపించారు. నేను ఉదయం భారత్ గ్యాస్ గోదాముకు ఎనిమిది గంటలకు వచ్చానని.. సాయంత్రం ఏడు గంటలకు నాకు సిలిండర్ అందిందని అప్పటివరకు చుక్క నీరు తాగకుండా ఉన్నానని నేను యువకుడ్ని కాబట్టి ఉన్నాను అదే వయసులో పెద్దవారు (వృద్ధులు) పిల్ల తల్లులు అందరూ ఉన్నారని కనీసం వినియోగదారుల కోసం త్రాగునీరు కూడా పెట్టకుండా తొర్రూరు భారత్ గ్యాస్ ఏజెన్సీ ఇబ్బందులకు గురి చేస్తున్నారని యశ్వంత్ ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపించారు. కనీసం బుక్ చేసుకున్న వారికి బుక్ చేసుకున్న రీతిగా సిలిండర్లు అందజేయాలని ఈ ఓటీపీల మాయజాలంతో ప్రజలను మోసగించడం సరికాదని అన్నారు.

వేమివ్వం.. ఏం చేస్తావో చేసుకో అంటూ వినియోగదారులను దుర్భాషలాడుతున్న సిబ్బంది.

వినియోగదారులు మాకు డెలివరీ అని మెసేజ్ వచ్చింది మాకు సిలిండర్ ఇవ్వలేదు అని అడుగుతున్న కస్టమర్లను భారత్ గ్యాస్ సిస్టం ఆపరేటర్లు సిబ్బంది గ్యాస్ ఆటో డ్రైవర్లు వినియోగదారులపై దురుసుగా ప్రవర్తిస్తూ చెప్పలేని మాటలతో దుర్భాషలాడుతూ మమ్ములను కొట్టడానికి వస్తున్నారని గ్యాస్ వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపిస్తున్నారు. గ్యాస్ వినియోగదారులు ఇచ్చే డబ్బులతో సంపాదన పోగు చేసుకుంటూ గ్యాస్ కస్టమర్లను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని ఇప్పటికైనా తొర్రూరు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తమ గ్యాస్ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది ప్రవర్తన తీరు మార్చుకోవాలని ప్రజలు హెచ్చరిస్తున్నారు. లేనియెడల ఆధారాలతో తిట్టిన బూతు పదజాలంతో చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని ప్రజలు పత్రికాముఖంగా హెచ్చరిస్తున్నారు.

భారత్ గ్యాస్ సిలిండర్ రేటు 984 కస్టమర్ల దగ్గర వెయ్యి 50 నుండి 11 వందల రూపాయలు వసూలు.

భారత్ గ్యాస్ సిలిండర్ రేటు ఆన్లైన్ లో చెల్లిస్తే 984 ఉండగా.. భారత్ గ్యాస్ వినియోగదారుల దగ్గర 1050 రూపాయల నుండి 1100 రూపాయలు ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నారు. ఇదేమని ప్రశ్నించిన వారికి డెలివరీ చార్జీల పేరుతో 200 రూపాయలు వసూలు చేస్తున్న ఘటన తొర్రూరు భారత్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో చోటు చేసుకుంటుంది. గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకుని భారత్ గ్యాస్ గోదాముకు వెళితే 984 రూపాయలు ఉన్న సిలిండర్ ధరను కస్టమర్ దగ్గర ఒక వెయ్యి 20 రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువ డబ్బులు మీరెందుకు ఇస్తున్నారని “”ప్రజాదర్బార్ దినపత్రిక”” మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వినియోగదారున్ని ప్రశ్నించగా సిలిండర్ లేక నెల రోజుల నుండి నా భార్య పొయ్యిపై వంట చేసి ఇబ్బందులు పడుతుందని తప్పక ఎక్కువ డబ్బులు ఇచ్చి తీసుకుంటున్నామని నిర్మోహమాటంగా చెబుతున్నారు. ఈ విషయంపై వినియోగదారుల సంస్థకు చెందిన సంబంధిత అధికారులు స్పందించి అదనపు చార్జీలు లేకుండా అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. గ్యాస్ డెలివరీ అయిందని మెసేజ్ వస్తుంది కానీ గ్యాస్ సిలిండర్ డెలివరీ చేయలేదని చేయకుండా డెలివరీ మెసేజ్ ఎలా వస్తుందని ఈ విషయంపై భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు నిరంజన్ రెడ్డిని ప్రజాదర్బార్ దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ కొమ్మనబోయిన యాకయ్య వివరణ కోరగా అలాంటిది ఏమీ లేదు ఎవరి సిలిండర్ వారికి తప్పకుండా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. బుక్ చేసిన ఫోన్ నెంబర్ లేదు మా అక్కది మా వదినది అని చెబితే వచ్చిన వ్యక్తి సెల్ నెంబర్ తీసుకొని ఓటిపి యాక్సెప్ట్ చేసి సిలిండర్ ఇస్తున్నాము తప్ప బ్లాక్ దందా ఏం చేయడం లేదని




తెలిపారు. వినియోగదారులకు లేని గ్యాస్ సిలిండర్లు హోటళ్లకు ఎలా వెళ్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు ఈ విషయంపై మీరు ఏమంటారని అడగగా అదేమీ లేదు హోటళ్లకు వచ్చే కమర్షియల్ సిలిండర్లను మాత్రమే వారికి ఇస్తున్నామని కస్టమర్లను మోసగించాల్సిన అవసరమాకు లేదని గ్యాస్ కొరత ఉన్న మాట వాస్తవమేనని కొన్ని సిస్టం మార్పు చేర్పులు ఉన్నాయని దానివల్లే కొంచెం లేట్ అవుతున్న మాట వాస్తవమే కానీ ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ఇంటికి గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తామని గ్యాస్ కార్యాలయానికి ఎవరూ రావద్దని తొర్రూరు భారత్ గ్యాస్ నిర్వాహకుడు నిరంజన్ రెడ్డి తెలిపారు.

# మావోయిస్టులకు భారీ దెబ్బ..

## 47 మంది లొంగుబాటు

హైదరాబాద్, ఏప్రిల్ 25 : తెలంగాణలో మావోయిస్టు ఉద్యమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 47 మంది అజ్ఞాత మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరారు. లొంగిపోయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, అలాగే దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీకి చెందిన కీలక నేతలు ఉన్నారు. ముఖ్యంగా హేమ్లా ఇతు (అలియాస్ విజ్జా), పోడియం లచ్చు (అలియాస్ మనోజ్) వంటి నాయకులు ఈ జాబితాలో ఉన్నారని డీజీపీ తెలిపారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు భారీగా ఆయుధాలు కూడా అప్పగించారు. మొత్తం 32 ఆయుధాలు, అలాగే 515 తూటాలు పోలీసులకు సమర్పించినట్లు డీజీపీ వెల్లడించారు. వీటిలో ూవీ+, ూఖ-47, ×చీూూ, ూూ= రైఫిల్స్‌తో పాటు పిస్టల్స్, రివాల్వర్, మస్కెట్ గన్స్ వంటి వివిధ రకాల ఆయుధాలు ఉన్నాయి.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస విధానం కారణంగా ఈ మావోయిస్టు కేడర్లు లొంగుబాటుకు ముందుకొచ్చారని చెప్పారు. దక్షిణ బస్తర్ డివిజన్ ప్రస్తుతం పూర్తిగా నిర్వీర్య స్థితికి చేరిందని కూడా డీజీపీ వ్యాఖ్యానించారు.